RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 232, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 30 - నవంబర్ - 2025, వెల రూ.5/-

## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్



వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌లకు కేంద్రం కొత్త నిబంధనలు

ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ సేవలు పనిచేయవు

ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న టెలికాం శాఖ

వెబ్ బ్రౌజర్‌లో ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్

## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో సిట్ విచారణ వేగవంతం



: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి సంబంధించి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను వేగవంతం చేసింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్న సిట్ తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ కోర్టులో మెమో దాఖలు చేసింది. దీంతో ఈ కేసులో నిందితుల సంఖ్య మిగతా..2లో

## విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం



కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం

ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు

వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్.. అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని



అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ

వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు

నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

# - ప్రత్యేక జోన్ల ఏర్పాటు : సీఎం చంద్రబాబు

### రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్

రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని సూ

రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని సీఎం

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తాం

రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించనుంది



: రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని రైతులంతా మిగతా..2లో

## ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి : హోంమంత్రి అనిత



తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు.

ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని, ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు.

: దిత్వా తుఫాను కారణంగా రాష్ట్రంలో ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. తుఫాను ప్రభావిత మిగతా..2లో

# ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్: డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిష్యత్తు ప్లణాళికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ డిప్యూటీ సీఎం

ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ల లో 20శాతం మైనస్‌లో ఉంటాం

ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోంది

ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నాం

థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదు



హైదరాబాద్: ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానమని, అందుకే రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిష్యత్తు ప్లణాళికలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో మిగతా..2లో

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం



- హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం
- కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం

నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు : పోలీసులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక



ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న సజ్జనార్

డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ఆదేశం

మహిళలు, బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి దిశానిర్దేశం

విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని, సస్పెన్షన్ వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సిబ్బందిని గట్టిగా హెచ్చరించారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ : చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా రెండో విడత సేకరణ ఎందుకని ప్రశ్న

ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు

రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు..

ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు



- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతు న్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్య లపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పం దించారు. మిగతా..2లో

## హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

# హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం..

### ఏకంగా రూ. 14 కోట్లు పోగొట్టుకున్న వైద్యుడు!

హైదరాబాద్ వైద్యుడికి సైబర్ కేటుగాళ్ల వల

నకిలీ షేర్ ట్రేడింగ్ పేరుతో రూ. 14.61 కోట్ల మోసం

ఫేస్‌బుక్ పరిచయంతో మొదలైన ఫ్రాడ్

రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ మోసంగా గుర్తింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో




ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో చాటిచెప్పే సంచలన ఉదంతం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. నకిలీ షేర్ ట్రేడింగ్‌ను నమ్మి ఓ వైద్యుడు ఏకంగా రూ. 14.61 కోట్లు పోగొట్టుకున్నారు. మిగతా..2లో

## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన "టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025"లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ నిర్ణయం ఎందుకంటే..?

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు 'మీడియానామా' తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో సిట్ విచారణ వేగవంతం

మొదటి పేజి తరువాయి

గణనీయంగా పెరిగింది. కొత్తగా చేర్చిన 11 మంది నిందితులలో ఏడుగురు తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు కావడం గమనార్హం. మిగిలిన వారు నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీ నిపుణులుగా సిట్ గుర్తించింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీ కొనుగోలు విభాగంలో పనిచేసిన ఉన్నతాధికారులతో పాటు ఇతర సిబ్బందిపై సిట్ ప్రధానంగా దృష్టి సారించింది. గతంలో జనరల్ మేనేజర్లుగా (కొనుగోళ్లు) పనిచేసిన జగదీశ్వర్ రెడ్డి, మురళీకృష్ణలపై సిట్ కేసు నమోదు చేసింది. ఆర్ఎస్ఎస్వీఆర్ సుబ్రమణ్యం (ఇతను గతంలోనే అరెస్టయ్యారు) తో కలిసి వీరు కూడా ఈ అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్ రెడ్డిపైనా తాజాగా సిట్ కేసు నమోదు చేసింది. జీఎంలతో పాటు ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న మరికొందరు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై కూడా కేసు నమోదైంది. డెయిరీల ప్లాంట్లను తనిఖీ చేసి, కల్తీ నెయ్యి సరఫరా చేసిన డెయిరీలకు అనుకూలంగా నివేదికలు ఇచ్చిన ఐదుగురు బయటి డెయిరీ నిపుణులను కూడా నిందితులుగా చేర్చినట్లు సిట్ కోర్టుకు సమర్పించిన మెమోలో పేర్కొంది.

కల్తీ నెయ్యి కుంభకోణం నేపథ్యం

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి అవసరమైన నెయ్యి కొనుగోలులో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 2019-24 మధ్య దాదాపు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి టీటీడీకి సరఫరా అయిందని సిట్ విచారణలో తేలింది. ఈ కల్తీ నెయ్యిని లడ్డూ తయారీలో ఉపయోగించడం వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని సిట్ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. ?టీటీడీ అధికారులు, సిబ్బంది సరఫరాదారులైన భోలేబాబా, వైష్ణవి, మాల్‌గంగా డెయిరీల ప్రతినిధులతో కుమ్మక్కయ్యారని సిట్ గుర్తించింది. లంచాలు తీసుకుని, తప్పుడు పత్రాలను ధృవీకరించి, కల్తీ నెయ్యి సరఫరాకు అనుమతిచ్చారని సిట్ దర్యాప్తులో తేటతెల్లం అయ్యింది. నెయ్యిలో కల్తీ జరిగిందని ల్యాబ్ నివేదికలు వచ్చినా, కొనుగోళ్ల విభాగం అధికారులు వాటిని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని కూడా సిట్ వెల్లడించింది. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో, ఈ కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక విషయాలు బయటికి వచ్చే అవకాశం ఉంది.

## విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. ప్రమాదాన్ని గమనించిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అదే సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న 45 మంది రోగులను హుటాహుటిన వేరొక బ్లాక్‌కు సురక్షితంగా తరలించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ముప్పు తప్పిందని రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, కేజీహెచ్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి : హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు. సమీక్షంలో మంత్రి అనిత మాట్లాడుతూ తుఫాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. తద్వారా ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని, ప్రజలను అలర్ట్ చేయాలని అధి కారులకు సూచించారు. సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపించాలని ఆదేశించారు.

భారీ వర్ష సూచన.. టోల్ ఫ్రీ నెంబర్లు

ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్ష సూచన ఉందని అధికారులు వివరించారు. దీంతో ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కంట్రోల్ రూంలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలన్నారు. ప్రజలు ఏదైనా ఇబ్బందుల్లో ఉంటే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూంను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అందుకోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 కు డయల్ చేయాలని సూచించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించాలి?

తుఫాను సమయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలను తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా ప్రజలు సహాయక శిబిరాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తుఫాను కారణంగా విరిగిన చెట్ల కొమ్మలను, నేలకొరిగిన చెట్లను తొలగించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల విషయంలోనూ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. వర్షాలు భారీగా కురుస్తున్నప్పుడు ప్రజలు ఇంటికే పరిమితమయ్యే ప్రయత్నం చేయాలని కోరారు. రైతులు కూడా తగు జాగ్రత్తలు పాటించాలని విన్నవించారు. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, హోర్డింగ్ లకు దూరంగా ఉండాలని హోం మంత్రి తెలిపారు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

మొదటి పేజి తరువాయి



ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సంఘాలకే అప్పగించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్.. అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని

మొదటి పేజి తరువాయి



రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

## రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం - ప్రత్యేక జోన్ల ఏర్పాటు : సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఇక ఒకే గొడుగు కిందకు రావాలని సూచించారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు పలు విషయాలను వెల్లడించారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. పనులు కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు.

అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి : సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందన్నా సీఎం తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందన్నారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారని వెల్లడించారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. మున్సిపాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అన్నారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.మరోవైపు అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీకరణ చేసింది. తొలి దశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరోసారి ప్రభుత్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించనుంది. రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్?, రైల్వేలైన్? నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర-దక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. ఉపాధి పెరిగే అవకాశాలు : అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతుంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

## ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజి తరువాయి

శనివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నదని, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ళ లో 20శాతం మైనస్‌లో ఉంటామన్నారు. అందుకే విద్యుత్ సమస్యలను తగ్గించడానికి గ్రీన్ ఎనర్జి ఉత్పత్తి చేయాలని భట్టి పేర్కొన్నారు. ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోందన్నారు. ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నామన్నారు. ఎనర్జీ స్టోరేజ్‌లో మైనస్ 4వేల మెగావాట్స్ లో ఉన్నామని, ఎనర్జీ స్టోరేజ్‌పై గతంలో ఎక్కడా ప్లానింగ్ లేదన్నారు. థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదన్నారు. ఎనర్జీ స్టోరేజ్ విషయంలో ప్లాన్ చెయ్యకపోతే మనం మైనస్ 8500 మెగావాట్స్ లో ఉంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు : పోలీసులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే సమాజంలో అసాంఘిక శక్తులు అదుపులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కమిషనరేట్‌లో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు కీలక ఆదే శాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యా దులపై తక్షణమే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పక్కన పెట్టడం లేదా నేర తీవ్రతను తగ్గించి చూపడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. నగరంలో జరిగే కీ లక మైన కేసుల దర్యాప్తును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఒక 'సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్' ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన ప్రకటించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని సూ చిం చారు. సైబర్ క్రైమ్, మహిళల భద్రత, వీధి నేరాలు, ఆహార కల్తీ వంటి కేసులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సిబ్బ ం దికి సూచించారు. ఈ సమావేశంలో పలువురు అడిషనల్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొ న్నారు.

## హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం..

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒకే సైబర్ మోసంలో ఓ వ్యక్తి ఇంత భారీ మొత్తంలో నష్టపోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఘటనపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.

వివరాల్లోకి వెళితే..

ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌కు చెందిన ఓ వైద్యుడికి గత ఆగస్టు 27న ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 'మోనికా మాధవన్' అనే పేరుతో ఓ మహిళ పరిచయమైంది. తన వ్యక్తిగత సమస్యలు, విడాకుల కేసు గురించి చెప్పి సానుభూతి పొందింది. ఆ తర్వాత సంభాషణను టెలిగ్రామ్‌కు మార్చి, తాను షేర్ ట్రేడింగ్‌లో నిపుణురాలినని, రోజూ లక్షల్లో సంపాదిస్తున్నానని నమ్మబలికింది. ఆమె మాటలు నమ్మిన వైద్యుడిని, తాను చెప్పిన నకిలీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయించి సెప్టెంబర్ 30న తొలి పెట్టుబడిగా రూ. 30 లక్షలు పెట్టించింది. వెంటనే ఆయన వర్చువల్ ఖాతాలో రూ. 8.6 లక్షల లాభం చూపించి, అందులోంచి రూ. 85 వేలు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో వైద్యుడికి పూర్తి నమ్మకం కుదిరింది. మరింత లాభాల ఆశతో, ఆమె ఒత్తిడి మేరకు బ్యాంకు రుణాలు, స్నేహితుల వద్ద అప్పులు చేసి విడతలవారీగా సుమారు రూ. 14 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టారు. అతడి వర్చువల్ ఖాతాలో బ్యాలెన్స్ రూ. 34 కోట్లుగా చూపించడంతో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పన్నుల కింద రూ. 7.5 కోట్లు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు. అనుమానం వచ్చిన వైద్యుడు వారిని నిలదీయగా, మోనికా స్పందించడం మానేసింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు గురువారం టీజీసీఎస్‌బీని ఆశ్రయించారు. విద్యావంతులు సైతం ఇలాంటి పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## రెండో విడత అమరావతి భూసేకరణ : చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

మొదటి పేజి తరువాయి

"మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా, ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

### హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి

మొదటి పేజి తరువాయి



అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని, ఇందులో భాగంగా రామప్ప ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శనివారం నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్ద హైకోర్టు న్యాయమూర్తిని,జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా జడ్జి,కలెక్టర్,పోలీస్ కమిషనర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు.అంతకు ముందు హైకోర్టు జడ్జి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## పెర్రి బకాయిల విషయంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం దేనికి సంకేతం...

### సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు



కూనవరం: నవంబర్29: (నేటి శుభోదయం ): కూనవరం పట్టణ కమిటీ శాఖ సమావేశం గడ్డిపాటి షణ్ముఖరావు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్ లో మాట్లాడుతూ గడిచిన 8 నెలల కాలముగా పెర్రి పాటదారుని వద్ద నుండి రావలసిన బకాయి సొమ్మును వసూలు చేయడంలో మీనా మీసాలు లెక్కించటం సబవు కాదని పంచాయతీ అభివృద్ధికి ఉపయోగపడవలసిన డబ్బులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే వసూలు చేయాలని పడవ ప్రయాణికుల ఒక రీఛార్జిని 40 రూపాయలుగా నిర్ణయించి అంగీకరించి నడపవలసిన పాటదారులు ఒక మనిషికి 100 రూపాయలు వసూలు చేస్తూ అధిక రెట్లు వసూలు చేస్తున్న సంబంధిత పంచాయతీ సెక్రెటరీ సిపిఎం పట్టణ కమిటీ ప్రశ్నించిన సమయంలో నాకు ఎటువంటి సంబంధం లేదని ఆ అధికారి చెబుతున్న తీరు ఎంతవరకు సమంజసం అని అధికారులు పంచాయతీ డబ్బుకు సంబంధించి ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలని పెర్రిదారులు ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్న అధిక ధరలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల ప్రజలతో కూనవరం సచివాలయం ఎంపీడీవో కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తాళ్లూరు శ్రీనివాసరావు. సీనియర్ సభ్యులు తెల్లగానే నాగరాజు. నోముల సత్యనారాయణ. తాళ్లూరి రామారావు. కొండా నాగమణి. బొజ్జ సుధారాణి తదితరులు పాల్గొన్నారు

## ఖిల్లా బజార్ వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షల ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఎంపీ రఘురాంరెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని ఖిల్లా బజార్ కు చెందిన మహమ్మద్ రజియా మూత్రపిండాల వ్యాధి అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు బాధితురాలి కుమార్తెకు శనివారం తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి ఎల్ఓసి మంజూరు పత్రం అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మియా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి

### మహిళ సిబ్బందిని వేధింపులు, ఆరోపణ పై తక్షణమే విచారణ చేపట్టాలి : సీపీఐ డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ మన జిల్లా కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా రోగులు వస్తూ ఉంటారు. ఈ హాస్పిటల్ లో అనేక సంవత్సరాల నుంచి డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని



భర్తీకి చర్యలు తీసుకోవాలని అనేక మార్లు విజ్ఞప్తి చేసిన భర్తీ చేయట్లేదని ముగ్గురు మంత్రులు జిల్లాని అడ్డం పెట్టుకొని పదవులు సంపాదించుకున్నారు



తప్ప ప్రజలకు ఉపయోగ పడే పని చేయట్లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సీపీఐ ప్రతినిధి బృందం ప్రభుత్వ హాస్పిటల్ ని సందర్శించారు. రోగులతో



మాట్లాడిన తర్వాత హాస్పిటల్ సూపర్డెంట్ నీ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ ఖఖమ్మం నడి బొడ్డులో నే ఉప ముఖ్యమంత్రి ఉండి కనీసం గుండె, కిడ్ని,గ్యాస్, లివర్, న్యూరో డాక్టర్లని తెచ్చుకోలేక పోవటం సిగ్గు చేటు విషయం అని పేరాలసిస్ వచ్చిన వారికి బీపీ టాబ్లెట్ వేసి ప్రవైట్ హాస్పిటల్ కి పంపిస్తున్నారనీ ఇంత పెద్ద ప్రభుత్వ హాస్పిటల్ ఆక్సిడెంట్లు అయిన వారికి జబ్బుతో వచ్చిన వారికి ప్రవైట్ హాస్పిటల్స్ కి పేర్లు చెప్పి పంపిస్తున్నారని ఉన్న మందులు ఉపయోగ పెట్టకుండా డేట్ అయిపోయిన తర్వాత బయట పడేస్తున్నారని కొంత మంది మేము చెప్పిందే వినాలని ఇష్టం వచ్చినట్లు మాటలు, మహిళ సిబ్బందిని వేధిస్తున్నారని అనేక మార్లు పత్రికల్లో వస్తున్నాయని తక్షణమే విచారణ జరిపించాలని లేక పోతే సరైన బుద్ధి చెప్తామని సలాం అన్నారు. కొంత మంది ఫుడ్ కాంట్రాక్ట్, లేబర్ కాంట్రాక్ట్, సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్ట్స్, మీరు ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు రాస్తూ వ్యవరిస్తున్నారని అంటూ, మొత్తం మీద ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్స్ లేనీ కారణంగా అధికార ఇష్ట రాజ్య%శీ%గా వచ్చే రోగులకు శాపంగా మారిందని ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకోపోతామని అవసరం అయితే సీఎం వచ్చే సందర్భంగా అడ్డుకొనీ విషయాన్ని సీఎం ముందు పెడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేషీధర్, జాల నర్సింహారావు, ఎస్ కే చానా, డి శేఖర్ నాయక్, ఎస్ కే రహమాన్, ముజమ్మిల్, ఎన్ నర్సింహచారి, దుర్గా నాథ్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప దీక్ష, ఆధ్యాత్మికం

## అయ్యప్ప క్షేత్రంలో 31వ మండల పూజా మహోత్సవం 41 రోజులు ప్రతి బుధవారం భజన పడి పూజ మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదానం

వైరా, నేటి శుభోదయ ::: వైరా హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో 31 వ మండల పూజలు ప్రారంభమయ్యాయి. జ్యోతి స్వరూపుడు శక్తి రూపుడు హరిహర సుతుడు పంచ గిరీసుడు మంగళమూర్తి అయ్యప్ప స్వామి దీక్ష అందరికీ మోక్షదాయకం



స్వామియే శరణమయ్యప్ప స్మరణ శుభదాయకం మనసారా అయ్యప్ప స్వామి కొలవడమే ఈ దీక్ష పరమార్థం మండల కాలంలో దీక్ష పూర్తి చేసిన స్వాములు టెంకాయ అనే దేహంలో ఆత్మ అనే ఆవు నెయ్యి పోసి శబరిమల మోసు కెళ్ళి అయ్యప్పకు సమర్పించడం ఈ దీక్ష ప్రత్యేకత. ఈ దీక్ష మతసామరస్యానికి ప్రతీక కులం మతం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్ధం. దీక్ష కాలంలోనే కాదు ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని చెబుతుంది రోజుల్లో ఒకసారి బిక్ష మరోసారి అల్పాహారం రెండు సార్లు చన్నిటి స్నానం నేలపై నిద్రించాలని కఠిన నియమాల తోరణం ఈ దీక్ష అందుకే ఈ నియమాలను చిరునవ్వుతో ఆచరించే అయ్యప్ప దీక్షాపరుడు ఒక్కడు కనిపించిన మనసారా మొక్కు తుండటం చూస్తుంటాం.



### పెరుగుతున్న సంఖ్య

స్వామి వారి భక్తి పారవశ్యంతో మునిగి తేలుతున్న దీక్షాపారుల సంఖ్య యాట పెరుగుతూనే ఉంది ప్రతి సంవత్సరం కార్తీకమాసం ఆరంభానికి ముందే దీక్షాపరులు సందడి కనిపిస్తుంది . ఈసారి ఇప్పటికే 108 రోజులు దీక్షను పలువురు చేపట్టగా 61, 41 రోజులు దీక్ష లు చేపట్టారు. శాస్త్రీయంగాను ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చే దీక్షలు ఇక్కడ ఆలయంలో ప్రత్యేకతలు

### చన్నీటితో స్నానం





మాల ధరించిన స్వాములంతా చన్నిటి స్నానం ఆచరించాలి వేకువజామున బ్రహ్మ ముహూర్తం లోనే స్నానం చేసి సూర్యోదయంలో పూజ ముగించాలి, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత మళ్లీ చన్నీటితో స్నానం చేసి సంధ్యా పూ జకు కూర్చోవాలి. మల



విసర్జనకు వెళితే మళ్ళీ స్నానం చేసి స్వామివారి శరణు ఘోష చెప్పి హారతి తీసుకోవాలి. కటిక నేలపై నిద్రించాలి.

### పడిపూజ

దీక్షాపరులతో పాటు భక్తులు అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించి తమ భక్తిని చాటుకుంటారు. అరటి కొమ్మలు తీసుకొచ్చి స్వామివారి మండపం పడి చేస్తారు 18 గుణాలతో పోలి ఉన్న 18 మంది దేవతామూర్తులను మెట్ల రూపంలో పెట్టి పూజిస్తారు. మాల ధరించిన స్వామి తల్లిదండ్రులను పూజించి అష్టదిక్పాలుకలను నవగ్రహాలను పంచభూతాలను పూజించి మండపంలో దేవతామూర్తుల చిత్రపటాలను ప్రతిష్టిస్తారు. మెట్ల పూజ ఆరంభంలోనే కలశాన్ని ప్రతిష్టించి కుటుంబ సభ్యులతో మాల ధరించి అయ్యప్ప స్వామి సంకల్పం చేసి గణపతి పూజతో పడిపూజ ఆరంభిస్తారు. గురు స్వామి పడి పూజా కార్యక్రమం నిర్వహిస్తే పూజకు వచ్చిన స్వాములంతా భజనలు చేస్తారు. మాల ధరించిన స్వాములు విధిగా అరకు పైగా పడిపూజల్లో పాల్గొనాలని గురుస్వాములు సూచిస్తున్నారు.

### 31వ మండల పూజ మహోత్సవం

అయ్యప్ప క్షేత్రంలో 31 మండల పూజ మహోత్సవం నిర్వహిస్తున్నారు. పూజలు ప్రత్యేక నవరస అభిషేకాలు సువర్ణ పుష్పార్చన గోత్రనామార్చిన పూజలు నిర్వహిస్తామని ఆలయ పూజారి తెలిపారు. 41 రోజులు ప్రతి బుధవారం భజన పడిపూజ గుడి సేవ కార్యక్రమాలు ఉంటాయని మండల పూజల్లో 41 రోజులు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## సిఐటియు అఖిల భారత 18వ మహా సభలను జయప్రదం చెయ్యండి

### గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన సిఐటీయు జిల్లా కార్యవర్గం.. సిఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శి మట్ల,వాణిశ్రీ.పల్లపు,వెంకట్ కార్మిక వర్గానికి పిలుపు....



కూనవరం : నవంబర్ 29: (నేటి శుభోదయం ) రంపచోడవరం స్థానిక సిఐటియు కార్మిక సంఘాల కార్యాలయంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మట్ల,వాణిశ్రీ. పల్లపు,వెంకట్ లు మాట్లాడుతూ విశాఖ నగరంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను కార్మిక వర్గం అంత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు



వ్యతిరేకంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.అలాగే కార్మికులకు తీపి కబురు అంటూ కేంద్ర ప్రభుత్వం ఈనెల 22వ నుంచి అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లు లోగుట్టు అంతా శ్రామిక వ్యతిరేకతతోనే నిండి ఉందన్నారు. కాలం చెల్లిన పాత చట్టాలు మారుతున్న పారిశ్రామిక విధానాలకు కొత్త తరహా ఉద్యోగులకు వర్తించేలా లేవని చెబుతూ కేంద్ర వీటిని ప్రవేశపెట్టడం అత్యంత దుర్మార్గమని అన్నారు. అయితే ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కుల ప్రయోజనాలను తొలగించి ఈ కోడ్లను పూర్తిగా కార్పొరేట్ ట్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించడం జరిగిందని వారు ఆరోపించారు. పారిశ్రామిక వర్గాలు సంతోషంగా స్వాగతిస్తుండగా, కార్మిక సంఘాలు వ్యతిరేకించడంలోనే వీటి అసలు రంగు బయటపడుతుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం ఎవరికి లాభం అని అన్నారు. కార్మికుల,వేతనాలు పెంచకపోగా, పని గంటలు పెరిగిందంటే కార్మికుల వేతనాలు తగ్గిపోయినట్టే అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క అడుగు ముందుకేసి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా 13 గంటలు పని చేయించుకోవచ్చు అని పిలుపునిచ్చారు.కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి, గతంలో అధికారంలో ఉన్న వైసిపి జగన్ ప్రభుత్వం, అధికారం కోసం ఉగ్రూతలూగిన పవన్ కళ్యాణ్ ఎవరి పక్కన నిలబడ్డారనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికులుగా గుర్తించాలని అన్నారు. మనదేశంలో కార్మిక అంశం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాకు చెందినది స్థానిక అవసరాలు, శ్రామిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు సొంత కార్మిక చట్టాలు రూపొందించుకుంటున్నాయని అన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ గ్రా డ్యూటీ,చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. సుప్రీం కోర్ట్ సమాన పనికి సమాన వేతనం అంగన్వాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్నం భోజనం కార్మికులు, వెలుగు యానిమేటర్స్ లాంటి స్కీం వర్కర్లు కూడా కార్మికులే అన్ని చట్టాలు వర్తిస్తాయని తీర్పులిచ్చిన పాలకవర్గాలు అమలు చేయడం లేదని వారు అన్నారు. సెప్టెంబర్ 2020 నాటికి సిద్ధంగా ఉన్న ఈ కోడ్లను గత ఐదు సంవత్సరాలుగా కార్మికులందరూ సమ్మెలు, పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా వెనక్కి తగ్గిన అదును చూసుకొని బీహార్ ఎన్నికల్లో విజయం ఊపులో బిజెపి ప్రభుత్వం మరలా లేబర్ కోడ్ అమలకు సిద్ధపడిందని తెలిపారు. సెప్టెంబర్ 2020 మోడీ ప్రభుత్వం తెచ్చిన చట్టాలకు రైతులు తీవ్రంగా వ్యతిరేకించడం పట్ల 2021 నవంబర్లో వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తూ మోడీ క్షమాపణ చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం అంతా పాల్గొని విశాఖ నగరంలో జరిగే సీఐటీయూ18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి పాయం, సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఐ వెంకటేశ్వర్లు, పుట్ట రామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చింత రాంబాబు, పోడియం లక్ష్మణ్, కోర్రపు, రాణి, కే,శాంతిరాజు.,తీగల,శ్రీనివాస్. జిల్లా నాయకులు కే,రామలక్ష్మి, కే,మంగమ్మ, వి.మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు..

## పదవిపై పదవిపై ఆశతో కాదు... సేవ చేయాలనే ఆశయంతో వస్తున్నా

### ఓటేసి ఆశీర్వదించండి...గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా. కొందరి వాడిలా కాకుండా "అందరివాడిలా" పనిచేస్తా. మీ చెదురువెళ్లి భాస్కర్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి.



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): గ్రామ పంచాయితీ ఎన్నికలలో నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, పదవిపై ఆశతో కాదు...పుట్టిన ఊరికి సేవ చేయాలనే ఆశయంతో బరిలో నిలుస్తున్న మీలో ఒకడినైన, మీ వాడినైనా చెదురువెళ్లి భాస్కర్ గౌడ్ నైన నన్ను గ్రామానికి చెందిన అన్నలు, అక్కలు, తమ్ముళ్లు, పెద్దలు, యూత్ అందరూ ఆశీర్వదించి అండగా నిలవాలని వేడుకుంటున్నాను. గ్రామ యువకుడిగా గ్రామానికి చెందిన సమస్యలు, మంచి చెడు తెలిసిన వానిగా గ్రామస్తుల అందరి సహకారం, సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి బాటన నిలబెడతానని మనస్ఫూర్తిగా విన్నవిస్తున్నాను. సర్పంచ్ అంటే కొందరివాడు కాదు అందరివాడు అనేలా పనిచేస్తాను.

## దీక్షా - దివస్... అమరణ నిరాహార దీక్ష వేడుకలు

### ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్. ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రామ్ రెడ్డి. రాష్ట్ర సాధన లో కేసీఆర్ నిరాహార దీక్షకి16 సం"పూర్తి. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 29: తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో అపూర్వమైన ఘట్టం రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 16 సంవత్సరాలు నిండిన సందర్భంగా శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే





అంజయ్య యాదవ్,భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ సీనియర్ నాయకులు జైపాల్ యాదవ్ గార్లతో కలిసి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హ్యాపీ క్లబ్







హైదరాబాద్ , చింతల్ :: శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ లో హ్యాపీ క్లబ్ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ వేషధారణలో వచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ జీవితంలో అత్యంత ప్రియమైన క్షణాలలో పాఠశాల జీవితం ఒకటి. నేర్చుకోవడం, ఆడుకోవడం మరియు వివిధ సంస్కృతులను గౌరవించడం వంటి ఆనందం ఒక్క పాఠశాలలో మాత్రమే సాధ్యం. విద్యార్థులకు వారి తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలను ఎలా పెంచుకోవాలో తెలియడం కోసమే శ్రీ చైతన్య స్కూల్స్ హ్యాపీ క్లబ్ అనే ప్రోగ్రామ్ ని నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆటల్లో పాటల్లోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జోన్ ఏ.జీ.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ ,అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ, వెంకట శివ ,పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి ,పాఠశాల డీన్ సైదులు, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలి దేవి ,ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



ఏన్కూర్, నవంబర్ 29 (నేటి శుభోదయం). :: కేంద్ర ప్రభుత్వ పీఎంశ్రీ కింద ఏన్కూరు గురుకుల విద్యాలయం లో శనివారం ఒక్కరోజు పాఠశాల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా సాగాయి. ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 600 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను ప్రిన్సిపాల్ వేము రాజు, మాజీ ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, ఏటీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ



ఏన్కూర్, నవంబర్ 29, ( నేటి శుభోదయం)::: ఈనెల 28న ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఏన్కూరు గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. విద్యార్థులు సాయి మొగల, రాకేష్, జగదీష్ లు అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. గురుకుల పాఠశాలలో విభాగంలో జిల్లాలో మొత్తం 18 పాఠశాలలు పాల్గొనగా ఏన్కూరు ద్వితీయ స్థానం సాధించింది. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ శివకుమార్ ను ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## యూ.టీ.ఎఫ్ .నూతన కార్యవర్గం ఎన్నిక



నేటి శుభోదయ 29 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : స్థానిక మండల కేంద్రంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో యూ.టీ.ఎఫ్ కారంపూడి మండల కార్యవర్గ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశంలో ఇప్పటి వరకు మండల ఉపాధ్యాయులకు అందించిన పలు సేవ




కార్యక్రమాల గురించి మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.నరసింహారావు తెలియజేయడం జరిగింది. తదుపరి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ నూతన అధ్యక్షులుగా బి.రవికుమార్ ,ప్రధాన కార్యదర్శిగా జి.నరసింహారావు,గౌరవ అధ్యక్షులుగా పి.శివశంకర్ ,సహా అధ్యక్షులుగా బి.బాలోజీ నాయక్ ,సహా అధ్యక్షురాలుగా శ్రీమతి బి.శివపార్వతి,కోశాధికారిగా నాగశేషుబాబు ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల అధికారిగా ఏ.శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గి ,ఎన్నికల పరిశీలకులుగా షేక్ .జిలానీ ,జే.వాల్యా నాయక్ లు హాజరైనారు. తదుపరి నూతన వర్గంచే వారు ప్రమాణాస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు మండల కార్యవర్గ సభ్యులు ఎస్ .రాజారావు, పి.రఘుబాబు,ఏ.బిక్షమయ్య,పి.వేంకటేశ్వర్లు ,సాంబయ్య పలువురు పాల్గోన్నారు.

## సర్వేయర్ సులేమాన్ ఖాన్‌కు అంజుమన్ కమిటీ ఘన సన్మానం



నేటి శుభోదయ 29 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా - కారంపూడి : కారంపూడి మండలంలో సర్వేయర్‌గా క్రమశిక్షణతో, ప్రజావాణిని వినుతూ పనిచేస్తున్న సులేమాన్ ఖాన్‌ను, జిల్లా సర్వేయర్ సంఘం సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ బడేసా, ఉపాధ్యక్షులు ఫేక్ మోదిన్ సా లు ఆయనకు శాలువా కప్పి, అభినందన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సులేమాన్ ఖాన్ మాట్లాడుతూ 'ఈ ఎన్నిక వ్యక్తిగత విజయమే కాదు, నా సహచరులు, ప్రజలు నాపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక. మండలంలో సాగుతున్న రీ-సర్వే సహా



అన్ని భూసంబంధిత పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. భూమి వివాదాల పరిష్కారంలో సర్వే శాఖ కీలక భూమిక



పోషిస్తుందని, గ్రామాల అభివృద్ధిలో భూ పటాల సక్రమీకరణ ముఖ్యమని చెప్పారు. అంజుమన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సులేమాన్ ఖాన్ నిజాయితీ, సేవాభావం లాంటి లక్షణాలతో ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, ఆయన ఎన్నిక కారంపూడి మండలానికి గౌరవం తెచ్చిందని అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సయ్యద్ అహ్మద్, షేక్ సైదా సిపిఐ, సయ్యద్ సుభాని, షేక్ బాషు, తండా అబ్బాస్, షేక్ యాసిన్, షేక్ హస్నేల్, షేక్ బడేసా, షేక్ జానీ మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

# కాపునాడు స్వర్ణోత్సవ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయండి

**స్వర్ణోత్సవ సభలో కాపు సామాజిక సమస్యల పరిష్కారం కోసం విజయవాడ కాపు డిక్లరేషన్ ప్రకటన**

**కాపు సామాజిక వర్గానికి ఆకుల శ్రీనివాస్ పిలుపు**




విజయవాడ, నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : కాపునాడు స్వర్ణోత్సవ సభకు కాపు సామాజిక వర్గీయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కాపు సామాజిక వర్గీయులకు కాపునాడు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గాంధీ నగర్ లోని కాపునాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో




ఆయన మాట్లాడారు. నవంబరు 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ గాంధీనగర్ లోని జింఖానా క్లబ్ లో జరుగనున్న కాపునాడు స్వర్ణోత్సవ సభలో పలువురు కాపు సామాజిక వర్గ నాయకులు, వివిధ రంగాలకు చెందిన కాపు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా,కాపునాడు ఉద్యమ నిర్మాత స్వర్గీయ మిరియాల వెంకట్రావు తదితర నాయకుల స్ఫూర్తితో మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విజయవాడ కాపు డిక్లరేషన్ కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. కాపు కులస్తులకు కూడా బీసీల తరహాలో రిజర్వేషన్లు కల్పించడం, కాపులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం వంటి డిమాండ్ల సాధనకై కాపునాడు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు రత్నం రమేష్, విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు నాయకులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారాన్ని నిర్ణయించే శక్తి కాపు జాతికి ఉందని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చిందని, అయితే గత జగన్ ప్రభుత్వం కాపు కార్పొరేషన్కు నిధులేమీ ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్ ల ఆధ్వర్యంలో కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఆకుల తిరుమలరావు,విజయవాడ అర్బన్ కాపునాడు అధ్యక్షులు పరుచూరి కరుణాకర్, రాయలసేన పోరుమామిళ్ల ఈశ్వర్, కాపునాడు సీనియర్ నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, అల్లం పూర్ణచంద్రరావు, లొడ్డింగి నరసింహులు, బై పూడి నాగేశ్వరరావు, కేతినీడి భాస్కరరావు, మహిళా కాపునాడు అధ్యక్షురాలు నరహరిశెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**

**దొండపాడు పరిసర గ్రామాల రైతులతో సమావేశమై... పంచ సూత్రాల ప్రయోజనాలు వివరించిన ఎమ్మెల్యే**



నందివాడ నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచ సూత్రాలపై గ్రామ గ్రామాన



రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో నిర్వహించారు. అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాలపై రైతులకు ఎమ్మెల్యే రాము రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో - మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి%౦% రైతన్నను రోడ్డుపాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళుతున్నారు. వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతుకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు అన్నదాతలు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం రైతులకు 30 క్వింటాళ్ల మినుము విత్తనాలు ఎమ్మెల్యే రాము రైతుల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ, శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, బ్యాంక్ చైర్మన్ ముసునూరి రాజేంద్రప్రసాద్, ముత్తినేని అమరబాబు, లింగంనేని వీర బసవయ్య, కుటుంబరావు, తుమ్మల రత్నాకర్ రావు, మెరుగుమాల శ్రీనివాసరావు, మాదాల సునీత, సూరపనేని బ్రహ్మం, ఖాకీ బాబుజీ, గుడివాడ శ్రీను, చోరపూడి బుజ్జిబాబు, ఎంపీడీఓ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ ఎ. డి. ఎ.కవిత, ఏ. ఓ. అనంతలక్ష్మి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ సౌజన్య, దొండపాడు పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు**

**కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**

**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందించాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్



కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు పాద పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తల్లిదండ్రులకు విద్యార్థుల పాద పూజలు**




హైదరాబాద్, నవంబర్ 29 (నేటి శుభోదయ ప్రతినిధి): తల్లిదండ్రులకు "పాద పూజ" అనే ఆచారం భారతీయ సాంప్రదాయంలో ఎంతో పవిత్రమైనదిగా భావించబడుతుందని ప్రిన్సిపల్ గుణిగంటి మల్లేష్ గౌడ్ తెలియజేశారు. బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో గాయత్రినగర్ బ్రాంచ్ లో శనివారం తల్లిదండ్రులను పల్లెంలో పాదాలు ఉంచి పన్నీరు చల్లి, సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో పూజించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇది చాలా గొప్ప కార్యక్రమంతో పిల్లలకు తల్లిదండ్రులు, పెద్దలపట్ల గౌరవం పెంపొందుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ అని నిత్యం శ్లోకాలు పఠిస్తారు. కాని ఆచరణలో కనిపించడంలేదు. నేటి పిల్లలు తల్లిదండ్రులపట్ల గౌరవ మర్యాద



కనిపించడంలేదని, తల్లిదండ్రుల మాటలు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. పిల్లలో కనీస పరివర్తన, విలువలు పెంపొందించడంతోపాటు సభ్యత, సంస్కారం నేర్పించడంకోసం ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు సుందరి, మౌనిక, శ్రీదేవి, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్

### ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): దివంగత నేత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతినిపురస్కరించుకొని,తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా చైర్మన్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ,ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్,సిటీ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఖండవల్లిలక్ష్మిఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా సెక్రెటరీ, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ మహిళ చైర్మన్ లీల ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు





లర్పించారు.అనంతరం ఖండంవల్లిలక్ష్మి తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఇండియా స్టేట్ మహిళా చైర్మన్ లీలా ప్రశాంతి, తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చాటి చెప్పాలనే సంకల్పంతో ఆమె కాకినాడ నుండి వచ్చి రాజమహేంద్రవరం లోని పలు మహిళా సంఘాలతో కూటమి పాలన లోని అభివృద్ధి సంక్షేమ పథకాలు గూర్చి చెప్పడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్ద పీట వేసి,ఇన్ని అభివృద్ధి పరుస్తుంటే ఆ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అధికారంలో లేనప్పుడు ఏవిధంగా కష్టపడ్డామో, కూటమి అధికారంలోకి వచ్చి ఇన్ని సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నప్పుడు మరింత ఉత్తేజంతో మహిళలను చైతన్య పరచాలని కోరారన్నారు. పార్టీల కతీతంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ఏ విధంగా అందరూ కలిసికట్టుగా పని చేశారో అదేవిధంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం, జనసేన, బిజెపి అనే వైశమ్యాలులేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం

### జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



వైరా నేటి శుభోదయ: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ గౌడ్ డిసెంబర్ 2 మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో ప్రమాణ స్వీకారం చేయనట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలియజేశారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్లు నాయుడు సత్యనారాయణ రాయల నాగేశ్వరరావు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి వైరా సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి రాందాస్ నాయక్ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని. దుర్గాప్రసాద్ తెలిపారు జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆత్మ కమిటీ చైర్మన్లు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుతం మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కోరారు.

## నేడే ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

### హెల్త్ క్యాంప్ కోర్ కమిటీ సభ్యులు



వైరా నేటి శుభోదయ: వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా హెల్త్ క్యాంపు జయప్రదం చేయాలని వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య అధ్యక్షతన జరిగిన క్యాంప్ కోర్ కమిటీ సభ్యులు సమావేశంలో డాక్టర్ కాప మురళీకృష్ణ డాక్టర్ నీలా సతీష్ కుమార్ తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభిస్తారని తెలిపారు శారద నర్సింగ్ నందు జరిగిన హెల్త్ క్యాంప్ కోర్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో జరుగు ఈ హెల్త్ క్యాంపు ను తొమ్మిది విభాగాలుగా విభజించామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కమిటీ డయాగ్నస్టిక్ కమిటీ ల్యాబ్ కమిటీ ఫార్మసీ కమిటీ ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని విభజించిన విధంగా పేషెంట్స్ కు సేవలందించాలని వారు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగే ఈ హెల్త్ క్యాంప్ నందు హెచ్ బి డబ్ల్యు ఈసీజీ టు డి ఈ సి ఓ షుగర్ టెస్ట్ లు అన్ని ఉచితంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. ఎనిమిది రకాల సేవలను ఈ హెల్త్ క్యాంప్ నందు ప్రజలకు అందిస్తామని కావున ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పట్టణప్రజలందరూ వినియోగించుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంపు కమిటీ సభ్యులు ఉండ్రు శ్యాంబాబు నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు





## యార్లగడ్డ కృషితో ఇండ్లాస్ శాంతి వన్ కు బస్సు సౌకర్యం



విజయవాడ, నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లాస్ శాంతివన్ మానసిక చికిత్సలయం కు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగింది. నెలరోజుల క్రితం ఇండ్లాస్ శాంతి వనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ శాంతి వన్ కు వచ్చే రోగులు వారి సహాయకులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విజయవాడ నుంచి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని ఇండ్లాస్ శాంతివన్ చైర్మన్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతోపాటు ఇతర అధికారులతో మాట్లాడి విజయవాడ సిటీ టెర్మినల్ నుంచి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు విజయవాడ సిటీ బస్సు టెర్మినల్ నుంచి నున్న గ్రామం లోని ఇండ్లాస్ శాంతివన్ వరకు సిటీ బస్సు రూట్ నెంబర్ 48ఐ శనివారం ఉదయం నుండి ప్రారంభించారు. ఈ బస్సు సర్వీస్ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ సర్వీస్ నున్న మోడల్ హౌసింగ్ కాలనీ, వికాస్ కాలేజీకి వెళ్లేవారికీ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ బస్సుకు నున్న కొటకట్ట సెంటర్ లో సొసైటీ చైర్మన్, టీడీపీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పామర్తి శ్రీనివాస రావు, టీడీపీ గ్రామ కార్యదర్శి మాదు శివరామ ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు. నున్నకు ప్రత్యేకంగా బస్సు సర్వీసు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావుకు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## గుడివాడలో మైనార్టీ సోదరుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తా

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఇమామ్ మౌజాన్ లకు ఏడాది గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల ముస్లిం మత పెద్దల హర్షం

### గుడివాడ టిడిపి కార్యాలయంలో థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించిన మైనార్టీ నాయకులు

### మైనార్టీ సోదరుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రాము




గుడివాడ నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ పట్టణంలో మైనార్టీ సోదరుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రాష్ట్రంలోని మసీదుల ఇమామ్, మౌజన్లకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 12 నెలల గౌరవ వేతనాలను విడుదల



చేయడంతో. గుడివాడ టిడిపి కార్యాలయంలో? మైనార్టీ నాయకులు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా థాంక్యూ సీఎం సార్..థాంక్యు ఎమ్మెల్యే సార్..? నారా హమారా టిడిపి హమారా అంటూ ఫ్లకార్డులు పట్టుకొని మైనార్టీ నేతలు నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రామును ముస్లిం సాంప్రదాయం ప్రకారం మైనార్టీ నాయకులు సత్కరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని మసీదుల ఇమామ్ లకు, మౌజాన్లకు సీఎం చంద్రబాబు ఏడాదికాల గౌరవ వేతనాన్ని ఒకేసారి విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఈ సందర్భంగా జరిగిన సభలో మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి మంచి ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ రావాలని పలువురు మైనార్టీ నేతలు ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, విజనరి అయిన సీఎం చంద్రబాబు వ్యవస్థలను గాడిలో పెట్టడమే కాకుండా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నారన్నారు. మైనార్టీ సోదరుల సంక్షేమ ఆద్యుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్న ఎమ్మెల్యే రాము ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో మైనార్టీ సోదరుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలలో ఒకడిగా ఉంటూ గుడివాడ అభివృద్ధి కోసం నా వ్యాపారాలని పక్కనపెట్టి కృషి చేస్తున్నానన్నారు. అభివృద్ధి పనులపై మైనార్టీ సోదరులందరూ ఐక్యంగా ప్రతిపాదనలు తెస్తే వాటిని సాధించుకోచ్చే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. రెండు అంతస్తులు షాదీ ఖానా భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అతి త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి



అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి ,సయ్యద్ జబీన్ , రఫీ, సర్దార్ బేగ్, కరిముల్లా,అబ్దుల్ సత్తార్, షేక్ జానీ, నూర్, లాల, ప్రభుత్వ ఖాజీ ఖలీల్ రెహమాన్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత గురువులు, మసీదుల ఇమామ్ లు, మౌజాన్లు, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### రూ 220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు

### నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశు భ్రంగా ఉంచుకోవాలి

### ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ,



మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశు భ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు ఆటల పోటీలు

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



మంచిర్యాల నవంబర్ 29 నేటి శుభోదయ బ్యూరో: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 2వ తారీకు ఉదయం 9 గంటలకు మంచిర్యాలలోని బాయ్స్ హై స్కూల్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలలోపు, 18 నుండి 54 సంవత్సరాలు వయస్సుల వారిగా వేరు వేరు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంధులకు రన్నింగ్, షాట్ పుట్, చెస్, మరియు బధిరులకు రన్నింగ్, షాట్ పుట్, జావెలిన్ త్రో, అలాగే శరీరక వైకల్యం గలవారికి షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, మరియు బుద్ధి మాంద్యం గలవారికి రన్నింగ్, షాట్ పుట్, వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆటల పోటీలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న జిల్లాలోని దివ్యాంగ వాసులు సదరం సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకుని డిసెంబర్ 2వ తారీకు ఉదయం 9గంటలకు బాయ్స్ హై స్కూల్లో హాజరు కాగలరని తెలిపారు.. అనంతరం ఈ పోటీలో మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడతాయని ఇట్టి అవకాశాన్ని జిల్లా దివ్యాంగులు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. మరిన్ని వివరాలకు మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ, జిల్లా కార్యాలయంను సంప్రదించాలని తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట వారి ఆధ్వర్యంలో ఉచితముగా డయాబెటిక్ పరీక్షలు



విస్సన్నపేట: నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఈరోజు ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో లయన్ అధ్యక్షురాలు రాయల అరుణకుమారి అధ్యక్షతన పల్స్ కేర్ హాస్పిటల్ వారు విస్సన్నపేట నందు ఉచితముగా డయాబెటిక్ పరీక్షలు మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ నందు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్స్ లయన్ డాక్టర్ బొమ్మారెడ్డి రామిరెడ్డి (ఎంబిబియస్) డాక్టర్ లయన్ కొత్తగుండ్ల రాజగోపాల్ యునైటెడ్ కింగ్ డమ్(ఎఫ్ఐడియం) వారు సుమారు రోగులకు పరీక్షలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రాయల అరుణ కుమారి, టి.జగన్మోహన్ రెడ్డి,బి.రవి మోహన్,లయన్ డాక్టర్ వి కిరణ్,జే టి.రాజేంద్రప్రసాద్,ముంగజయరాజు, రామకృష్ణ, పల్లెపాంలక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



## అసంఘటిత కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం కొండంత అండ

### పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం

### బాధిత కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందించిన బలరాం, పోస్టల్ అధికారులు




**గుడివాడ, నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అసంఘటిత కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కొండంత అండగా నిలుస్తుందని గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకర కొండ బలరాం పేర్కొన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన పండ్ల వర్తక సంఘ సభ్యుడు గుంట్రెడ్డి తిరుమలరావు కుటుంబ సభ్యులకు, రైతు బజార్ వద్ద గల పంటల వర్తక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రెండు లక్షల చెక్కును పండ్లవర్తక సంఘ అధ్యక్షుడు బలరాం మరియు పోస్టల్ శాఖ అధికారులు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాన్ని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకం ద్వారా అనేక ప్రయోజనాలు చేకూరతాయని ఆయన తెలిపారు. గుడివాడ పట్టణ పరిధిలోనీ పండ్ల వర్తక సంఘీయుల సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా బలరాం పేర్కొన్నారు.గుడివాడ పట్టణ పరిధిలోని పండ్ల వర్తక సంఘ సభ్యులందరికీ అధ్యక్షుడు బలరాం సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం యోజన పథకాన్ని కల్పించడం అభినందనీయమని పోస్టల్ శాఖ అధికారులు కొనియాడారు. ప్రజల శ్రేయస్సుకు పోస్టల్ శాఖ అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ సీనియర్ మేనేజర్ పులిపాటి గణేష్, పండ్ల వర్తక సంఘ నాయకులు నైనాల చిన్న, పెద్ది రమణ, మోగసాల అప్పన్న, తూము మహేష్, పెద్ది కిషోర్, పిడుగు గోపి, పిడుగు**

# పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ




ఏన్కూర్, నవంబర్ 29 ( నేటి శుభోదయం):::: పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ కార్యక్రమం కల్లూరు డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శనివారం జరిగింది. అల్లర్ల నియంత్రణపై పోలీసులకు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా ఏన్కూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై నారబోయిన సంధ్య ఆధ్వర్యంలో పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో అల్లర్లు, దాడులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అల్లర్లు, దాడులు జరిగితే పోలీసులు స్పందించే తీరుపై శిక్షణ ప్రదర్శించారు. గుంపుల ద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగిన సందర్భంలో పోలీసులు తీసుకోవాల్సిన నియంత్రణ చర్యల గురించి శిక్షణ ద్వారా వివరించారు.

# విద్యార్థినిలకు “షీ టీం” పై అవగాహన సదస్సు



మంచిర్యాల నవంబర్ 29, నేటి శుభోదయ బ్యూరో: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.ఐ.పి.యస్.(డి.ఐ.జి) ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్. ఐ.పి.యస్. పర్యవేక్షణ లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి హైమ ఆధ్వర్యంలో శనివారం చెన్నూరు మండలం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కిష్టంపేట లో షి టీమ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది సతీష్ మరియు శ్రీలత లు మాట్లాడుతూ.. షి టీం సభ్యులు ఆకతాయిల వేధింపులు, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు మరియు మత్తుపదార్థాల వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాము. వారికి సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులకు ఎలా ఫిర్యాదు చేయాలో మరియు ‘టీ సేఫ్ యాప్’ వంటి భద్రతా సాధనాలు, షీ టీమ్ సేవలు, వాటి ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ, ఎప్పుడూ అందుబాటులో ఉండే డయల్ 100 లేదా రామగుండం షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షి టీమ్ 8712659385 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్ శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నజీబ్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్లపాలెం మండలం నర్రావారిపాలెం ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



బాపట్ల ప్రతినిధి నవంబర్ 29 ( నేటి శుభోదయ): ఈరోజు కర్లపాలెం మండలం నర్రావారిపాలెం ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది కుల మత వర్గ వర్ణ పరంగా మనుషుల మధ్య వివక్ష ఉండరాదని, అందరూ కూడా ఉన్న అవకాశాలు ఉపయోగించుకొనిచదువుకుని సమాజంలో ఉన్నత స్థానం లో ఉండాలని, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇంకా ఎవరికయినా లేనట్లయితే ధరఖాస్తు చేసుకోవలసినదిగా ఆర్డీవో గ్లోరియా చెప్పారు ఎస్సీ ఎస్టీలు అన్యాయానికి గురి అయితే చట్టాలు ఉపయోగించుకొని రక్షణ పొందాలని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకీర్ పాషా, ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు , సీఐ హరికృష్ణ, %ూ×% శివకుమార్ , సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజేషన్



బాపట్ల ప్రతినిధి నవంబర్ 29 (నేటి శుభోదయ): బాపట్ల:రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించాలనే లక్ష్యంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ పని చేస్తుందని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వెజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల - చీరాల రహదారిలో జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి రహదారులు,మున్సిపాలిటీ రోడ్డులో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తమ ఆర్గనైజేషన్ సభ్యుల హృదయాలను కలచివేశాయన్నారు. ఈ ప్రమాదాలను అరికట్టేందుకు సభ్యులందరూ చర్చించి, బైపాస్ రోడ్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బోర్డుల ఏర్పాటుకు సభ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీరాల బాపట్ల రహదారిలో సభ్యుడు సుబ్రహ్మణ్యం,స్నేహితుడు ఆంజనేయ కిషోర్ ఆర్థిక సహాయంతో హెచ్చరిక బోర్డును పెట్టినట్లు వివరించారు. ఒక ప్రమాదం జరిగితే ఆ ప్రభావం కేవలం ఆ వ్యక్తిపైనే కాకుండా, ఆ కుటుంబం మొత్తంపై పడుతుందని,ఇంటి పెద్దను కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే దుస్థితి వస్తుంది చెప్పారు. సమాజ హితం కోరే మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రమాదాల నివారణకు ఇలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,సహాయ కార్యదర్శి బొగ్గవరుపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,కోళ్లపూడి కుమార్,సుబ్రమణ్యం, యాశం రాజా రమేష్,బీమా కోటేశ్వరరావు,నరాలశెట్టి నాగరాజు, ఏసోబు,మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలు నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న మీదట కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి గారు కోతులను పట్టే వారిని పిలిపించవలసినదిగా ఆదేశం




బాపట్ల పురపాలక సంఘం ,బాపట్ల ప్రతినిధి నవంబర్ 29 (నేటి శుభోదయ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలు నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న మీదట కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి గారు కోతులను పట్టే వారిని పిలిపించవలసినదిగా ఆదేశించిన మీదట గడిచిన రెండు రోజుల నుండి వారు పట్టణం లో కోతులు అధికముగా సంచరించే విజయలక్ష్మి పురం తదితర ప్రాంతాలలో బోనులు ఏర్పాటు చేసి కోతులను పట్టడం జరుగుచున్నది . ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడాను కోతుల వలన ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అన్నారు.

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

ఎశ్రీశీఎ:ప్ట్రజాం://షవఎ.షప్ట్రఖ్యజూజా.షశీఎ/6
3694ు86-224వ-455ఖ-80వఎ-
5ుఎ2410224ఎ9

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన



అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్



కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి




శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు




ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559, 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు, మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## ఆర్.ఓలు,ఏ.ఆర్.ఓ శిక్షణలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆర్.ఓలు,ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై పునఃశ్చరణ కల్పించేందుకు శనివారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని,నియమ,నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించవచ్చని అన్నారు.దీనిని



దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని,ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు.ఎలాంటి సందేహాలు ఉన్నా,అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్,వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉందని,ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు.నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు.సమయ పాలనను పక్కాగా పాటించాలని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా,వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని,ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే,అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని,వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి,ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి,అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు.వెంటదివెంట రోజువారీ రిపోర్టులను పంపించాలని, అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా



రూపొందించాలని,పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు,వారికి కేటాయించిన గుర్తులతో పాటు “నోటా” సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలను తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు,డీఎల్పీఓ శ్రీనివాస్, ఆర్.ఓలు,సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆధ్వర్యంలో చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని చందోలు గ్రామంలో నిర్వహించారు




బాపట్ల జిల్లా ది 29-11-2025: నేటి శుభోదయ: బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆధ్వర్యంలో చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని చందోలు గ్రామంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై మర్రి వెంకట శివకుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితాలు మారుతాయని, ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలను చదివించి సమాజంలో మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. విద్యతోనే మన జీవితాలు, మన సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అలాగే, ఫోక్సో కేసులు (బాలలపై జరిగే దౌర్జన్యాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు పనికి వెళ్లే సమయంలో చిన్న పిల్లల్ని పెద్దవారికి అప్పగించాలని సూచించారు. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి వ్యక్తులకి ఓటీపీలు ,బ్యాంకు వివరాలు, ఆధార్ నెంబర్లు తెలియజేయరాదని హెచ్చరించారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నెంబర్ కి కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే శక్తి యాప్ ద్వారా మహిళల అత్యవసర పరిస్థితుల్లో రక్షణ పొందవచ్చని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించే లేదా అమ్మే వ్యక్తుల గురించి 1972 నెంబర్ కి సమాచారం ఇవ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ కుమారుల కోడలు లేదా కుటుంబ సభ్యులుచే వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 31 వ వార్డు పెయింటర్స్ కాలనీ మునిసిపల్ పార్కు ఆధునీకరణ పనులకు శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి ఆదేశాలను అనుసరించి కమీషనర్ శ్రీ .జి.రఘునాధ రెడ్డి గారు శంకుస్థాపన చేయడం జరిగినది



బాపట్ల పురపాలక సంఘం ,బాపట్ల ప్రతినిధి నవంబర్ 29 (నేటి శుభోదయ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 31 వ వార్డు పెయింటర్స్ కాలనీ మునిసిపల్ పార్కు ఆధునీకరణ పనులకు ఈ రోజు ఉదయం శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి ఆదేశాలను అనుసరించి కమీషనర్ శ్రీ .జి.రఘునాధ రెడ్డి గారు శంకుస్థాపన చేయడం జరిగినది . ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతా సాధ్యమైనంత త్వరగా సుందరీకరణ పనులను పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమము నందు మునిసిపల్ ఇంజనీర్ యస్ .యస్.అర్ .కృష్ణా రెడ్డి ,అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.శ్రీనివాసరావు,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ.గొలపల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు .

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

## శాలువా కప్పి అభినందించిన రామసహాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ




వైరా నేటి శుభోదయ: పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ కార్యక్రమం అన్ని వైరా డివిజన్ కల్లూరు డివిజన్లోని పోలీస్ స్టేషన్లలో శనివారం జరిగింది. వైరా ఇంచార్జి ఏసిపి వసుంధర యాదవ్ ఎస్ హెచ్ ఓ సిబ్బందితో రైట్ గేర్ ఎక్విప్మెంట్ ధరించి రక్షణాత్మక చర్యలకు సంబంధించిన మెలుకవలుగురించి డ్రిల్ నిర్వహించారుఅల్లర్ల నియంత్రణపై పోలీసులకు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా ఆధ్వర్యంలో పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో అల్లర్లు, దాడులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అల్లర్లు, దాడులు జరిగితే పోలీసులు స్పందించే తీరుపై శిక్షణ ప్రదర్శించారు. గుంపుల ద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగిన సందర్భంలో పోలీసులు తీసుకోవాల్సిన నియంత్రణ చర్యల గురించి శిక్షణ ద్వారా వివరించారు.

## విసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ప్రజా దర్బార్

### తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



విసన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఈ రోజు విసన్నపేట మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన తిరువూరు నియోజకవర్గ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో శాసన సభ్యులు వారిని కలిసి తమ తమ వినతి పత్రాలు అందచేయగా స్వయంగా ప్రజల నుండి వినతి పత్రాలు పరిశీలించి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా అర్జీలు స్వీకరించటం జరిగింది ఇందులో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు,ల్యాండ్ ఆక్రమణలు,పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలు,పెన్షన్లు,ఇళ్ళ స్థలాలు, కాలనీ ఇళ్లు, దైవాంగులకు ట్రై సైకిళ్ళు, ఇలా పలురకాల సమస్యలతో దాదాపుగా 300 మంది ప్రజలు వారి సమస్యలను శాసన సభ్యులు వారి దృష్టికి తీసుకుని వచ్చి వారి వినతి పత్రాలను అందచేయడంతో జన సందరంగా విస్సన్నపేట మండల కార్యాలయం సందడిగా మారిపోయింది.పలు రకాల సమస్యలకు అక్కడికక్కడే సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగినది. మరికొన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియచేస్తూ అధికారులను కూడా సమస్యల విషయమై అన్నిటిని పరిశీలించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమములో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,మండలములోని అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది.



## బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు.అందరూ ఐకమత్యంగా ఉంటూ,సమిష్టి నిర్ణయం ద్వారా సర్పంచ్,వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అది ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు.అయితే అందుకు భిన్నంగా డబ్బుల ప్రలోభాలు చూపి,భయ భ్రాంతులకు గురి చేసి బలవంతంగా ఏకగ్రీవాలు చేయించే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు.ఇది ఎన్నికల వ్యవస్థకు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ,బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని అన్నారు.ఈ తరహా సంప్రదాయానికి చరమగీతం పాడుతూ,స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాల విషయంలో నూతన నియమ నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.ఏకగ్రీవ ఎన్నిక అని నిర్ధారణ చేయడానికి ముందు "తప్పనిసరి ధృవీకరణ" విధానాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు.ఏకగ్రీవాల వెనుక ఎలాంటి అంశాలు దాగి ఉన్నాయి అన్నది పరిశీలించేందుకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని,పోటీలో మిగిలి ఉన్న ఏకైక అభ్యర్థితో పాటు,పోటీ నుండి తప్పుకున్న అభ్యర్థుల నుండి లిఖిత పూర్వకంగా డిక్లరేషన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. తమను ఎవరూ బెదరించలేదని పోటీ నుండి వైదొలగిన వారు,తాను ఎవరినీ బలవంత పెట్టలేదని పోటీలో మిగిలిన ఏకైక అభ్యర్థి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.వాటిని జిల్లా ఎన్నికల అథారిటీ క్షుణ్ణంగా పరిశీలించి,సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవం అయ్యిందని నిర్ధారణ చేసుకుని నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తారని,ఆ తరువాతే ఏకగ్రీవ ఎన్నిక ఫలితాన్ని ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ క్రమంలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏకగ్రీవం చేసినట్లు నిర్ధారణ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.సదరు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేసే అవకాశం ఉంటుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నిక,ప్రతి గెలుపు ప్రజల అభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింబించేలా ప్రజాస్వామ్య పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.

## ఐ హెచ్ ఐ పి పోర్టల్ పై ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బందికి శిక్షణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేస్ టు నందుగల ఐఎంఏ హాలులో నిజామాబాద్ డివిజన్లోని ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బందికి ఐ హెచ్ ఐ పి పోర్టల్ పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే తీసుకురాబడిన ఐహెచ్ఐపి పోర్టల్ లో వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.పి -ఫామ్,ఎల్ -ఫామ్ లలో నమోదు చేయాలన్నారు.జిల్లాలోని ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో ఫార్మసిస్టు,ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా సేవలు పొందే రోగుల వివరాలు ఆన్లైన్ లోని ఐహెచ్ఐపి పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేయాలో తెలియజేశారు.ఈరోజు శిక్షణ పొందిన వారు అందరూ ఇకనుండి తప్పకుండా ఫార్మసీ,ల్యాబ్ సేవలు ఐ హెచ్ ఐ పి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఎస్ఓ డాక్టర్ నాగరాజు,డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ అశ్విని,డి ఈ డాక్టర్ శ్రావ్య,సి ఈ ఏ పి ఒ డాక్టర్ శిఖర,నారాయణ,పోశెట్టి,శ్రీనివాస్ గౌడ్,వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.



## భవిష్యత్తు నైపుణ్యాలకు అడుగు - ఇండస్ట్రీ విజిట్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ ఎం.బి.ఎ విద్యార్థులు సూర్యాపేటలో ఉన్న సుధాకర్ పి వి సి పైప్స్ ఇండస్ట్రీని, నకిరేకల్ లోని వి న్ ర్ డైరీ ని సందర్శించారు. ఈ ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు సంస్థలో అనుసరిస్తున్న మెనేజ్‌మెంట్ సిస్టమ్, సేల్స్ అండ్ మార్కెటింగ్ వ్యూహాలు, ఫైనాన్స్, అకౌంటింగ్ ప్రక్రియలు, అలాగే ఉత్పత్తి విభాగానికి సంబంధించిన పలు కీలక అంశాలు అయిన పరిశ్రమ ఆధారిత జ్ఞానం, ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ వంటి అంశాల పై కంపెనీ ప్రతినిధులు రవి శంకర్,టి స్ న్ మూర్తి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల







ప్రిన్సిపాల్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుధాకర్ పైప్స్ ఇండస్ట్రీ వంటి ప్రముఖ తయారీ సంస్థను సందర్శించడం ద్వారా మా ఎం.బి.ఎ విద్యార్థులకు వాస్తవ సమయ పరిశ్రమ కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహన లభించింది అని ఈ ఇండస్ట్రియల్ విజిట్ వారి మేనేజ్‌మెంట్ జ్ఞానాన్ని మరింత విస్తరించడమే కాకుండా భవిష్యత్ కెరీర్‌కి అవసరమైన ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ ను కూడా లభించింది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఎం.బి.ఎ కోర్సుల్లో సబ్జెక్ట్‌లతో పాటు ఇండస్ట్రియల్ విజిట్స్, వర్క్‌షాప్‌లు, ఫీల్డ్ స్టడీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ముఖ్యం అని ఇవి విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందిస్తూ, వారి కమ్యూనికేషన్, లీడర్‌షిప్, ప్రాబ్లమ్-సాల్వింగ్ మరియు ఇండస్ట్రీ రెడీనెస్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగ్యపతి డాక్టర్ ప్రణతి, నటరాజ్, నరేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు.



## జవ్వాజి అశ్విని నామినేషన్ కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

### ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాను జవ్వాజి అశ్విని నాగరాజు






వైరా నేటి శుభోదయ: వైరా మండలం తాటిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జవ్వాజి అశ్విని శనివారం నామినేషన్ కార్యక్రమానికి గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో తరలి వెళ్లారు. నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన అశ్విని నాగరాజు దంపతులు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని అనంతరం గ్రామంలోని ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు అశ్విని నాగరాజు దంపతులను భారీ పూలమాలతో సన్మానించారు .అనంతరం జవ్వాజి అశ్విని నాగరాజు మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధికి చేయూతను అందించే విధంగా పరిపాలన అందిస్తానని ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో పంచాయితీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ మీ ఇంటి బిడ్డల మీ కూతుర్ల ఆశీర్వదించి ఈనెల 11న జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 'సర్వజ్ఞ' విద్యార్థుల విజయ దుందుభి

### ఖమ్మంప్లెక్స్-2025లో ప్రతిభకు పట్టం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ విద్యార్థుల విజయ దుందుభి. భారత తపాలా శాఖ, తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో నవంబర్ 28, శుక్రవారం నిర్వహించిన 'ఖమ్మంప్లెక్స్-2025' ఫిలటెలిక్ (పోస్టల్ స్టాంపుల) ప్రదర్శనలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం వంటి విద్యార్థి-కేంద్రీకృత పోటీలలో సర్వజ్ఞ పాఠశాల 7వ, 8వ, 9వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలో మొదటి స్థానం చాతుర్య హరిణి, రెండోవ స్థానం జాస్మితశ్రీ, మూడవ స్థానం కోకిలప్రియ, మొదటి కన్సోలేషన్ బహుమతి జగత్చంద్ర, రెండోవ కన్సోలేషన్ బహుమతి ఆవివ్ రాహుల్ కైవసం చేసుకోవడంతో పాటు వ్యాసరచన పోటీలో జాస్మితశ్రీ మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ తమ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "కేవలం నిత్యవసర విద్యతో పాటు, ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ అంతర్గత నైపుణ్యాలను, ప్రతిభను వెలికితీయాలి. భవిష్యత్తులో మన విద్యార్థులు ఇలాంటి అనేక పోటీలలో అగ్రస్థానంలో నిలబడాలి. ఈ విజయం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గర్వకారణం" అని ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారి విజయ ప్రయాణాన్ని కొనియాడారు. ఈ విజయం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులలోని దాగి ఉన్న సామర్థ్యానికి నిదర్శనమని తెలియజేశారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: నవంబర్ 29(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలోని గౌతమ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలోని,ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్ ను పరిశీలించి వ్యాక్సిన్ల నాణ్యతను,ఫ్రిజ్ లోని ఐస్ ప్యాక్లను పరిశీలించారు. రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగు లందరూ సమయపాలన పాటించాలని అంకితభావంతో పనిచేయాలని అర్హులైన ప్రతి చిన్నారికి టీకాలు100 శాతం పూర్తిచేయాలని,అర్హులై ఉండి ఇంకా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని వారిని పేరుపేరునా పరిశీలించి పర్యవేక్షించి టీకాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మాతా శిశు ఆరోగ్య సేవలను, గర్భిణీ స్త్రీల నమోదు,వైద్యుని చేత నాలుగుసార్లు పరీక్షలు జరగాలన్నారు.ఐపీ, ఒపీ,ఆరోగ్య మహిళా రికార్డులను,ఆరోగ్యసేవలు అందరికీ అందేలా చూస్తూఅంటు వ్యాధులు ప్రబలకుండా, అసంక్రమిక వ్యాధులను నిరంతరం పరీక్షిస్తూ చికిత్స అందించాలని,పిహెచ్సిల వారిగా కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఇంకా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మైత్రి,పర్యవేక్షకురాలు పుష్ప,పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు




నేలకొండపల్లి, నేటి శుభోదయ : డిసెంబర్ 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా సిపిఐ(ఎం) బీఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇరు పార్టీల మండల నాయకుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ముందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, పెద్దిరాజు నరసయ్య, బలుసు ప్రమీల, కూరపాటి ప్రసాద్, శీలం అప్పారావు, దుగ్గి నరసింహారావు, పొన్నం శివరాజు, మధు, కాల్వ కోటేశ్వరరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదిరెడ్డి, నెల్లూరు లీల ప్రసాద్, మరికంటి రేణుబాబు, ఎస్కే హుస్సేన్, శీలం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మానవతావాది వైకుంఠ రావుకు నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు

### కేంద్రమంత్రి రాందాస్ అథవాలే చేతులు మీదుగా అవార్డు ప్రదానం



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: మానవతావాది వై వైకుంఠ రావు(వైకుంఠం)కు నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు -2025 దక్కింది. శనివారం న్యూఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి రాందాస్ అథవాలే చేతులు మీదుగా వైకుంఠం అవార్డును అందుకున్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశంలో స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడే వారికి అవార్డులు అందించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన వై వైకుంఠ రావును అవార్డుకు ఎంపికచేసింది. "గాస్పల్ మినిస్ట్రీస్" అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా వైకుంఠం అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. అలాగే, రాకడవారి వృద్ధాశ్రమం నెలకొల్పి అనాథలైన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. తరచూ అన్నదానాలు నిర్వహించడం, పేదలకు దుస్తులు అందజేస్తుంటారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడుతుంటారు. వైకుంఠం సేవలకు గుర్తింపుగా అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డుకు ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ అవార్డుకు వైకుంఠం ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం. అవార్డు దక్కిన సందర్భంగా వైకుంఠరావు మీడియాతో మాట్లాడారు. అవార్డు తనలోని సేవాభావాన్ని మరింత మెల్కొలిపిందని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని చెప్పారు.

## రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో బోధన్ డివిజన్ లోని పది మండలాలు, నిజామాబాద్ డివిజన్ లోని నవీపేట మండలం కలుపుకుని 11 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతగా నిజామాబాద్ డివిజన్ లోని ధర్పల్లి,డిచ్పల్లి,ఇందల్వాయి,మాక్లూర్, మోపాల్, నిజామాబాద్,సిరికొండ మండలాలతో పాటు ఆర్మూర్ డివిజన్ లోని జాక్రాన్పల్లి మండలాల పరిధిలోని 196 సర్పంచ్ స్థానాలకు,1760 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని,డిసెంబర్ 02 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు.అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు.ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు .

## ప్రమోద్ హత్యపై,రియాజ్ ఎన్కౌంటర్ పై హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై,ఎన్కౌంటర్లో మరణించిన రియాజ్ సంఘటనపై సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే న్యాయవిచారని జరిపించాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.శనివారం నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో పౌర హక్కుల సంఘం సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రమోద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,వారి పిల్లలకు ప్రభుత్వమే చదివించే బాధ్యత తీసుకోవాలని,ప్రమోద్ చిన్న కుమారుడు,ప్రమోద్ తల్లి అనారోగ్యానికి గురై ఉన్నారు,వారికీ సరైనటువంటి వైద్య సౌకర్యం ప్రభుతమే కల్పించాలి.పోలీస్ ఎన్కౌంటర్ లో చనిపోయిన రియాజ్ కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలి.పోలీసు అధికారుల నిర్లక్ష్యం వలనే రెండు నిండు ప్రాణాలు పోయినవని సి ఎల్ సి అభిప్రాయ పడింది.ఈ పాత్రికేయుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నారాయణరావు,రాష్ట్ర నాయకులు వి.సంగం,రాష్ట్ర సహాయ కార్యదర్శులు బాలయ్య,అల్గోట్ రవీందర్,నిజామాబాదు జిల్లా కార్యదర్శి జలంధర్,సీనియర్ నాయకులు,న్యాయవాదులు ఎడ్ల రాము, వీరభద్రప్ప పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శనివారం సందర్శించారు.మోస్రా,చందూర్,వర్ని సత్యనారాయణపురం,బోధన్ మండలం సంగెం గ్రామ పంచాయతీల లో కొనసాగిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నామపత్రాలు స్వీకరిస్తున్న తీరును గమనించి,పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు.అబ్జర్వర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## ఖమ్మం అర్బన్ గ్రామ పరిపాలనా అధికారుల
# నూతన కార్యవర్గం ఎన్నిక
### అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అర్బన్ మండల గ్రామ పరిపాలనా అధికారుల (జిపిఓ) మండల కమిటీ ఖమ్మం జిల్లా, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో షేక్ నాగుల మీరా , గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ, ప్రధాన కార్యదర్శి బి వీరన్న, కోశాధికారి గా బ్రహ్మం కార్యవర్గ సభ్యులుగా కొండబాల వెంకటేశ్వరరావు, షేక్ అహ్మద్, బి రాంబాబు, జమలో, అన్వర్, శ్రీలక్ష్మి, శ్రీను, ఉమారాణి, హుస్సేన్ ఎన్నుకోవడం జరిగింది. జిపిఓ నూతన కార్యవర్గ సభ్యులు తానేశ్వర్ సైదులు ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కార్యవర్గ జాబితాను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమని, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నెల్లూరి లవన్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితమే గ్రామ పాలన అధికారులుగా నియమకం పొందామని, మండలంలో గ్రామ పాలన అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటామని పేర్కొన్నారు.

## ఎంటర్ప్రెన్యూర్షిప్ మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న
### విజయనాయక్, జగదీశ్వరి




పోలవరం ప్రతినిధి : (శుభోదయ న్యూస్): దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా (ఐ సి సి ఎస్ టి డబ్ల్యూ ఈ) ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగిన ఎంటర్ప్రెన్యూర్షిప్ మోటివేషన్ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ పోల్ బొజ్జిరెడ్డి , ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేషనల్ ప్రెసిడెంట్ సుబీర్ పాల్, నేషనల్ జనరల్ సెక్రటరీ హేమ ఎక్కా , సౌత్ ఇండియా కోఆర్డినేటర్ ఆదినారాయణ , ఐ సి సి ఎస్ టి డబ్ల్యూ ఈ జనరల్ సెక్రటరీ బి విజయనాయక్ , ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాస జగదీశ్వరి పాల్గొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి విచ్చేసిన ఐ సి సి ఎస్ టి డబ్ల్యూ ఈ జనరల్ సెక్రెటరీ బి విజయనాయక్ , ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాస జగదీశ్వరి లను నిర్వాహకులు సాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐ సి సి ఎస్ టి డబ్ల్యూ ఈ జనరల్ సెక్రెటరీ బి.విజయనాయక్ మాట్లాడుతూ దేశ ఆర్థికవ్యవస్థ స్థిరంగా నిలిచి వృద్ధిపథంలో పయనించాలంటే తయారీ రంగం బలంగా ఉండాలని ఉద్యోగాల సృష్టికి, సాంకేతిక పురోగతికి, జీడీపీ పరిమాణం పెరిగేందుకు పరిశ్రమలు కీలకం అన్నారు. అధిక జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడటాన్ని తగ్గించి, పేదరికం, నిరుద్యోగాలను రూపుమాపే శక్తి పారిశ్రామిక రంగానికి ఉందన్నారు. అందుకే భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ పేరుతో బృహత్తర వ్యూహాన్ని రూపొందించిందన్నారు. భారత్ ను తయారీ కేంద్రంగా మార్చి, స్వావలంబనతో పాటు వివిధ రకాల ఎగుమతులు పెంచేందుకు భారీ ఆర్థిక ఉద్దీపనను ప్రకటించిందని తయారీ రంగానికి తిరుగులేని ప్రోత్సాహాన్ని అందించే ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలు, కీలక అంశాలు పొందుపరచడం జరిగిందన్నారు.

## సామాజిక వైద్యశాల లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ



మంథని,నవంబర్-29, నేటిశుభోదయ: దీక్షా దివస్ ను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ ను
# సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూల మాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాల లో గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్
### పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీఫ్ రెడ్డి




మంథని, నవంబర్-29, నేటిశుభోదయ:: మంథని లోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క తల్లిదండ్రుల తో పాటు వారి యొక్క అమ్మమ్మలు, నాయనమ్మలు, తాతయ్యలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.....ఈ మధ్యకాలంలో పిల్లలు ఎక్కువగా సెల్ఫోన్తో గడుపుతున్నారని, పిల్లలు వారి యొక్క అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో ఎక్కువ కాలం గడపాలని, వారి వద్ద ఎన్నో విషయాలను నైతిక విలువలను నేర్చుకోవచ్చని అన్నారు. వారు ఒక తరానికి మరియొక తరానికి వారదులు అని అన్నారు. వారి వద్ద ఎంతో ఓర్పు సహనము వంటి విషయాలు నేర్చుకోవచ్చని అన్నారు. ఈరోజుల్లో వయోవృద్ధులను ఎక్కువగా వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారని, వారిని చూసి నేటి తరం పిల్లలు కూడా అనుసరిస్తున్నారని అన్నారు. హాజరైన టువంటి గ్రాండ్ పేరెంట్స్ కు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వారు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# నాటి 'దీక్షా దివస్' తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం

- నేడు కాంగ్రెస్,బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం
- తెలంగాణ చెట్టు తల్లివేరు 'కెసిఆర్'
- తెలంగాణ,కేసీఆర్ వేర్వేరు కాదు
- పీకేయడానికి కేసీఆర్ మొక్కకాదు వటావృక్షం
- తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పేరు చేరిపేయడం ఎవరివల్ల కాదు
- స్థానిక సంస్థల ఎన్నికల "యుద్దానికి" బీఆర్ఎస్ సిద్ధం
- లోకల్ 'వార్' వన్ సైడ్ - కాంగ్రెస్,బీజేపీ పతనం డిసైడ్
- ఇందూరు పంతం ఇందిరమ్మ రాజ్యం అంతం
- కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్,బీఆర్ఎస్ క్లీన్ స్వీఫ్
- రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు
- కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీ
- రేవంత్ రెడ్డి గోబ్యాక్,కేసీఆర్ కమ్ బ్యాక్ అని నినదిస్తున్న గ్రామాలు
- మళ్లీ వచ్చేది కేసీఆరేనంటూ ప్రజావాక్కు
- నిజామాబాద్ జిల్లా గులాబీ గడ్డ కేసీఆర్ అడ్డా
- బీఆర్ఎస్ కు తొలి ప్రజాప్రతినిధిని ఇచ్చి అండగా నిలిచింది ఈ జిల్లానే
- మళ్లీ కేసీఆర్ కు కొండంత అండగా నిలిచేది ఈ జిల్లానే
- పార్టీ శ్రేణులు,నాయకులు పెద్ద ఎత్తున మరో మహాపోరుకు సిద్ధం కావాలి
- నిజామాబాద్ 'దీక్షా దివస్'లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి
- సమరోత్సవంతో 'దీక్షా దివస్'
- అమర వీరులకు ఘనంగా నివాళులు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ దండు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబరు 29(నేటి శుభోదయ): నాటి 'దీక్షా దివస్' తెలంగాణ సాధించిన దివ్యాస్త్రం.నేడు ప్రజావ్యతిరేక కాంగ్రెస్,బీజేపీ లను బొంద పెట్టే బ్రహ్మాస్త్రం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి




జీవన్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో శనివారం పెద్ద ఎత్తున నిర్వహించిన 'దీక్షా దివస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో కేసీఆర్ ది ఎప్పటికీ చేరిపేయలేని సంతకమన్నారు.కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరివల్ల కాదన్నారు.కేసీఆర్ చావు నోట్లో తలపెట్టిన 'దీక్షా దివస్' చరిత్రలో చెరిగిపోని సంతకం.ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన దమ్మున్న నేత కేసీఆర్.తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన యోధుడు కేసీఆర్.కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29,2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసింది.ఇది స్వరాష్ట్ర కల సాకారానికి పునాది పడిన రోజు.కేసీఆర్ దీక్ష సూర్య చంద్రులున్నంత వరకూ నిలిచిపోయే శుభదినం.కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను,36 పార్టీలను ఒప్పించి,మెప్పించి రాష్ట్రం సాధించిన గొప్ప ఉద్యమ నేత కేసీఆర్.తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ చెట్టు తల్లివేరు లాంటివారని ఎవడో వచ్చి పీకేయడానికి కేసీఆర్ మొక్కకాదని,వటావృక్షమని స్పష్టం చేశారు.కేసీఆర్ ను ఏదో పీకుతామని శపథాలు చేసిన వైఎస్,చంద్రబాబు,కిరణ్ కుమార్ రెడ్డి వంటి వారి జెండాలు పీక్కోని పోయారు.తెలంగాణ,కేసీఆర్ ను వేర్వేరుగా చూడలేమన్నారు.కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణకు మళ్లీ అదే అంధకారం వచ్చింది.చిట్టినాయుడి అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారు.ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు.కేసీఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమ తెలంగాణ.నేడు కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షోభ తెలంగాణ.అబద్ధాల హామీలిచ్చి కాంగ్రెస్ కు ఓట్లేయాలని దండంపెట్టి,నేడు హామీలను అమలు చేయలేక ఆ హామీలకు పిండం పెడుతున్నారు.కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంటు వెలుగులు పోయి మళ్లీ చీకట్ల తెలంగాణ వచ్చింది.రైతు బంధుకు రాం రాం





పలికిండు.రెండు లక్షల రుణమాఫీ పేరుతో రైతులకు టోపీ పెట్టిండు.పెన్షన్లు మాయం చేసే ఉన్న అవ్వాతాతలకు గాయం చేసిండు.కొడంగల్ ప్రజలే రేవంత్ రెడ్డి పై తిరగబడుతుండ్రు. గురుకులాల్లో పురుగులభోజనం,విద్యార్థులకు స్కాలర్ షిప్పులు గోవిందా,ఉద్యోగాల కోసం నిరుద్యోగుల గగ్గోలు,ఉద్యమ బాటలో ఆశాలు,అంగన్ వాడీలు,ప్రభుత్వ ఉద్యోగులు,నిధుల కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది పోరుబాట పట్టిండ్రు,ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు రణభేరి మోగిస్తున్నారు.ఇండ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితుల హాహాకారాలు చేస్తున్నారు.మూసీ పరివాహక నివాసితుల శాపనార్థాలు పెడుతుండ్రు.చివరకు పోలీసులు కూడా రోడ్ల పాలయ్యారు.కల్యాణ లక్ష్మీకి కాలదోషం పట్టింది.తులం బంగారం ఊసేలేదు.మహాలక్ష్మి పథకం అటకెక్కింది.నిరుద్యోగ భృతి నిల్.ఇలా నువ్వు మోసం చేయని ప్రజలెవరయినా ఉన్నారా?.రేవంత్ రెడ్డిని తిట్టని వారెవరైనా ఉన్నారా?.నమ్మి ఓటేసినందుకు అందరినీ నట్టేట ముంచినవు. బీఆర్ఎస్ ది,కేసీఆర్ ది ఫైటర్స్ ఫ్యామిలీ.రేవంత్ ది చీటర్స్ ఫ్యామిలీ. కాంగ్రెస్ ది అవినీతి ఫ్యామిలీ.సీఎం రేవంత్ రెడ్డి ఒక బుడ్డరుఖాన్ అని ఆయన ఎద్దేవా చేశారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించి ఉండకపోతే రేవంత్ సీఎం కాదు కదా చెప్రాసీ కూడా అయివుండేవాడు కాదన్నారు.ఇక్కడి బుడ్డరు ఖాన్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు కాలేడు.భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా?అల్జీమర్ సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కాగలరా?బీఆర్ఎస్ ది 60లక్షల సైన్యం.మా కార్యకర్తలు వ్యక్తులు కాదు మహాశక్తులు.కేసీఆర్ 500కే వీ ట్రాన్స్ ఫార్మర్ అయితే మా కార్యకర్తలు 3-పేజ్ కరెంటు.ముట్టుకుంటే మాడి మసై పోతారు.ఏడాదిలోనే కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత పెల్లుబికిందన్నారు.మళ్లీ వచ్చేది కేసీఆరేనంటూ ఎక్కడికక్కడ అన్నివర్గాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని జీవన్ రెడ్డి తెలిపారు.



నిజామాబాద్ జిల్లా గులాబీ గడ్డ కేసీఆర్ అడ్డా అని ఆయన అన్నారు.బీఆర్ఎస్ కు తొలి ప్రజాప్రతినిధిని ఇచ్చి అండగా నిలిచింది ఈ జిల్లానేనని ఆయన గుర్తు చేశారు.మళ్లీ కేసీఆర్ కు కొండంత అండగా నిలిచేది ఈ జిల్లానేనని ఆయన ప్రకటించారు.కాంగ్రెస్ సర్కారు ను బొందపెట్టడానికి అన్ని వర్గాలు కదం తొక్కాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల 'యుద్దానికి' బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది. లోకల్ 'వార్' వన్ సైడ్,కాంగ్రెస్,బీజేపీ పతనం డిసైడ్.కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్,బీఆర్ఎస్ క్లీన్ స్వీఫ్ ఖాయం.రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వ్యక్తం అవుతున్నాయి.కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీ.రేవంత్ రెడ్డి గోబ్యాక్,కేసీఆర్ కమ్ బ్యాక్ అని గ్రామాలు నినదిస్తున్నాయి.గాల్లో కలిసిన కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై ప్రజలు నిలదీయాలి.ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను తరిమికొట్టాలి.మళ్లీ వచ్చేది కేసీఆరేనంటూ ప్రజలు అనుకుంటున్నారు అని జీవన్ రెడ్డి వివరించారు.

### సమరోత్సవంతో 'దీక్షా దివస్ '

జై తెలంగాణ నినాదాల హోరుతో సమరోత్సవంతో నిర్వహించిన 'దీక్షా దివస్' కార్యక్రమంలో గులాబీ శ్రేణులు వెల్లువలా తరలి వచ్చారు.దీక్ష దివాస్ సందర్భంగా వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.అంబేద్కర్,గాంధీ



విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దీక్షా దివస్ కర్త,కర్మ,క్రియ అయిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బీ ఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు రక్తదానం చేశారు.పార్టీ కార్యాలయం లోనే అన్నదాన కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా,మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్,మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు,ఆయేషా ఫాతీమా,మాజీ మేయర్ నీతుకిరణ్,బాజిరెడ్డి జగన్,ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహావాది సుదీర్ ను సన్మానించిన
# లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్
### మంథని వాసికి విదేశీ గడ్డపై సత్కారం



మంథని, నవంబర్-29, నేటిశుభోదయ: ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, క్రీడా విశ్లేషకులు సుధీర్ మహావాది ని దుబాయ్ లోని బిట్స్ పిలానీ విశ్వవిద్యాలయంలో ప్రముఖ మాజీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా మహావాది సుధీర్, విజయ్ లతో కలిసి క్రికెట్ కామెంట్రీ చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. క్రికెట్ వ్యాఖ్యానంలో సుధీర్, విజయ్ లు మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన కొనియారు. బిట్స్ పిలానీ దుబాయ్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ముఖ్య అతిధి గా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని వాసి సుధీర్ మహావాది కమెంనాటేటర్ కం ఆంకర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంలో సుధీర్ మహావాది ని లెజెండరీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ అభినందిస్తూ సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఈవెంట్లో సుధీర్ మహావాది విజయ్ లను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం విశేషం.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## పోస్టర్ ప్రెజెంటేషన్ మరియు రంగోలి




చింతూరు డివిజన్(నేటి శుభోదయ )నవంబర్ 29 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పోస్టర్ ప్రజెంటేషన్ మరియు రంగోలి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించడం, అపోహలను తొలగించడం మరియు బాధితులకు సామాజిక మద్దతు తెలపడం లక్ష్యంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోస్టర్ ప్రజెంటేషన్, ముగ్గుల పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఎమ్.నాగ మోహన్ రావు, ఎన్ఎస్ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.సాయికుమార్, జి.వెంకటరావు, జి. హారతి, బి. శ్రీనివాసరావు, ఆర్. మౌనిక, ఎన్. ఆనంద్, కె. లక్ష్మి ప్రసన్న కుమారి,ఆర్. కిరణ్మయి, కె.కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.




## కళాకారుల ప్రతిభ సమాజానికి దోహదపడాలి
### -కొండేల మారుతి




మంథని, నవంబర్-29, నేటిశుభోదయ : షార్ట్ పిల్మ్స్ ద్వార సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కళాకారులకు కొండేల మారుతి వి?ప్తి చేసారు. శనివారం గౌతమీ సాంస్కృతిక కళారవళి ఆధ్వర్యంలో నటి పుష్ప జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ వ్యవహార కర్త కొండేల మారుతి ప్రసంగిస్తు ఈ ప్రాంతంలో కళాకారుల కు కొదువ లేదని వారిలో పుష్ప అగ్రగణ్యులన్నారు. తన ప్రతిభతో ఇప్పటి కే అనేక షార్ట్ ఫిల్మ్ లో విభిన్న పాత్రలు ధరించి పలువురికి అభిమాన పాత్రదారులైనారన్నారు.నటి పుష్పా పుట్టినరోజు వేడుకలో అమేను అభినందిస్తూ పూలబోకేలతో శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా స్థానిక కళాకారులతో ప్రయోజనత్మాక చిత్రాలను తీయనున్నామని వాటి ద్వారా అనేకుల ప్రతిభా సంపత్తి బహిర్గతం చేసేలా కృషి చేస్తామన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి
# నగదు ఇంటి సామాగ్రి వితరణ



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ)నవంబర్ 29. : మండలంలోని పేగ పంచాయతీ లోని నర్సంగపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం మడకం దూలయ్య అనే గిరిజనుడు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కాలి బూడిద అయినది. గ్రామస్తులు ఈ విషయాన్ని జెకేసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ కు తెలియజేశారు. శనివారం ఉదయం హుటాహుటిన ఆయన నర్సింగ పేట గ్రామాన్ని సందర్శించి బాధిత మడకం దూలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఇనుప పైపులు మరియు ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా సోడి శ్రీను తల్లి మృతి చెందిన కారణంగా ఆ కుటుంబానికి 5000 రూపాయలు నగదును ఆయన అందజేయడం జరిగింది. మంటల్లో ఇంటి సామాగ్రి బట్టలు విలువైన పత్రాలు కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కుటుంబాన్ని ఓదారుస్తూ జమాల్ ఖాన్ నేను ఉన్నానంటూ అభయం ఇచ్చి ఇంటి ఖర్చుల నిమిత్తం మరియు నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేయటం పట్ల గ్రామస్తులు జమాల్ ఖాన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోడి శ్రీను,చిట్టిబాబు, రఘు , సత్యం, రఫీ, వ్యవసాయ కమిటీ సభ్యుడు సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## వైద్య సహాయ నిమిత్తం రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..

### నియోజకవర్గంలో పలువురు బాధితులకు చెక్కులు అందజేసిన వెంకటలక్ష్మి, కూటమ నాయకులు




CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.119451 : Dated: 28-11-2025

To
The Director,
Godavari Hospital
Koppisetti Street, Kamala Street, Jayakrishnapuram,
Rajamahendravaram-533105,
EAST GODAVARI.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Godavari Hospital towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Bathula Balaramakrishna, MLA, Rajanagaram, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Goddu Sivaramakrishna, Gadarada2(R), Korukonda, East Godavari from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 2,00,000 (Two Lakh Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

XXXXXXXX1256

Yours faithfully,
Assistant Secretary, CMRF
ASSISTANT SECRETARY (CMRF)
Chief Minister's Office
Government of Andhra Pradesh
A.P. Secretariat, Velagapudi
Amaravati.

Copy to :
Sri Goddu Sivaramakrishna, Mobile: 9000709517.
Sri Bathula Balaramakrishna, MLA, Rajanagaram.

[P.T.O]

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ గ్రామానికి చెందిన గొడ్డు శివరామకృష్ణకి వైద్య సహాయం నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి శనివారం అందజేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో వైద్య చికిత్స పొందిన గొడ్డు శివరామకృష్ణకు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్ నిధులు ద్వారా మంజూరు అయిన రూ. 2,00,000/- రూపాయ ఎల్ ఓ సి బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సతీమణి, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అందించారు. అదే విధంగా నియోజకవర్గంలో పలువురు అనారోగ్య బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరు కాబడిన చెక్కులను కూడా వెంకటలక్ష్మి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ నలుగురు పాత్రలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి నవంబర్ 29 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలోని పిన్నేపల్లి గ్రామానికి చెందిన కట్టుబడి సుబ్బారెడ్డి అనే వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. మృతుడికి సంతానం ఎవరూ లేకపోవడంతో అన్న కొడుకు కట్టుబడి జ్ఞానేశ్వర్ రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం అందుకున్న ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి పిన్నేపల్లి గ్రామానికి వెళ్లి కట్టుబడి సుబ్బారెడ్డి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. అయినవాళ్లు ఎవరూ లేని వారికి అంతిమ కార్యక్రమం చేయాలంటే చాలా కష్టతరంగా ఉంటుంది. ఏ కార్యక్రమానికి పిలిచిన స్నేహితులు, బంధువులు వచ్చి చెయ్యి వేస్తారు కానీ ఎటువంటి కార్యక్రమానికి ఎవరు కూడా చేయందించని సమయంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమాలు చేస్తూ ఉండడం మా చిన్నాన్న అంత్యక్రియలను పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కట్టుబడి జ్ఞానేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ అంతిమ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవ నారాయణ, సాయి వరపు నాగరాజు, టి లక్ష్మి కాంతమ్మ, డిష్ రఘు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలిస్ లకు ప్రజలు సహకరించాలి

### మంథని సబ్ ఇన్స్పెక్టర్ -2 సాగర్




మంథని రూరల్, నవంబర్-29,నేటిశుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలిస్ లకు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని మంథని ఎస్ఐ -2 సాగర్ అన్నారు. శనివారం మండలంలోని గుంజపడుగు తదితర గ్రామాల్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ సెంటర్ లను ఎస్ఐ తన సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రామగుండం సీపీ ఆదేశాలతో గోదావరిఖని ఏసీపీ, మంథని సీఐ సూచనలతో సమస్యాత్మక గ్రామాలలో భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు. ఎన్నికల్లో గోడవలు సృష్టించే వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, గోడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవి దేవిని మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): శనివారం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవి దేవి ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., పువ్వుల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పోలవరం జిల్లా ప్రకటన పై జనసేన నాయకుల హర్షం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ)నవంబర్ 29:: పోలవరం జిల్లా గా ప్రకటించిన నేపథ్యంలో చింతూరు మండలం జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చింతూరు కేంద్రంలో జరిగిన జనసేన కీలక నాయకుల సమావేశం ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ రంపచోడవరంను జిల్లా కేంద్రంగా 12 మండలాలతో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్‌లకు గిరిజన ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. అలాగే ఈ ప్రక్రియలో ప్రముఖ పాత్ర పోషించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష కృషిని నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శులు బేడే సతీష్, కారం దుర్గరావు, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మండల నాయకురాలు మిడియం రమణమ్మ, మండల యూత్ నాయకులు మల్లిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బతికున్నంత వరకు కేసీఆర్ చేయి వదిలేది లేదు

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

### చావు నోట్లో తలపెట్టి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ఉద్యమం మొదలుపెట్టిన కేసీఆర్

### తెలంగాణ రాకుండా అడ్డుకున్న సమైక్యవాదులు

### ఆనాటి ఉద్యమ సమయంలో తెలంగాణ రాకుండా అడ్డుకునే నాయకుల కోసం రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: నవంబర్ 29 దీక్ష దివస్ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం నందు



ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అజయ్ కుమార్



మాట్లాడుతూ నవంబర్ 29 దీక్ష దివస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ఒక కీలక గట్టం. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ మొదలుపెట్టిన నిరాహార దీక్ష ఆనాడు చేసిన



ఉద్యమం,నవంబర్ 29 కేసీఆర్ దీక్ష దివస్ తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు. కేసీఆర్ దీక్ష విరమించిన తరువాత 2009 నుండి 2014 అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇవ్వకుండా కుట్ర చేసింది. తెలంగాణ కోసం ఖమ్మంలో నిరాహార దీక్ష చేసినప్పుడు తప్పుడు ఆరోపణలు చేసి బలవంతంగా దీక్ష విరమించే ప్రయత్నం చేసారు. కేసీఆర్ ఖమ్మం జైల్లో ఉన్నప్పుడు పువ్వాడ నాగేశ్వరరావు జైలుకు వెళ్ళి మద్దతు తెలిపారు.సిపిఐ పార్టీ , ఎమ్ఎల్ పార్టీ ఉద్యమానికి మద్దతుగా నిలిచాయి. తెలంగాణ సాధించిన చరిత్ర రాబోయే తరాలకు తెలియ జేయాలి.కేసీఆర్ ను వదిలేసి పోయినవాళ్



ళ్ళ అందరు ద్రోహులు. కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేద్దాం మళ్ళీ మంచి రోజులు వస్తాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టిన వెనకాడొద్దు. ముందు రాబోయేది 3.0 రప్పా.. రప్పా..అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాల ఉపేందర్ రెడ్డి, డాక్టర్ బానోత్ చంద్రావతి,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్ నాయకులు వెంకట్ రమణ,రామ్మూర్తి, తిరుమలరావు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా కేసీఆర్ ఉద్యమం..

### దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే

### బీఆర్ఎస్ పార్టీని ప్రజలకు దూరం చేసేలా కాంగ్రెస్ పన్నాగం

### ఇంకా అబద్దాలు...మోసాలను ఆపని కాంగ్రెస్ పాలకులు

### చరిత్ర తెలుసుకుంటనే చరిత్ర సృష్టిస్తామని గుర్తించాలే

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని /పెద్దపల్లి, నవంబర్-29, నేటిశుభోదయ: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులు అర్పించారు, అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో



జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తోకలిసి ఆయన పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ జెండా కింద ఉన్న సైనికులంతా గొప్పగా చెప్పుకునే రోజు ఇదేనని అన్నారు. ఆనాడు ఎలాంటి రక్తపాతాలు, లాఠీ చార్జీలు, కర్ఫ్యూలు లేకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ సాధించుకున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పుణ్యాన 1200మంది విద్యార్థుల బలిదానాలు తప్ప ఎలాంటి సంఘటనలు జరుగలేదన్నారు.అయితే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాధ్యం కాదని, ఆంధ్రా తెలంగాణ కలిసి లేకుంటే చీకటే మిగులుతుందని, సముద్రం లేదని, నక్సలిజం పెరిగిపోయి అనేక ఇబ్బందులు పడుతారని మాట్లాడిన వారి చెప్ప చెల్లుమనేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లు గొప్పగా పరిపాలన చేశారని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణా రాష్ట్రాన్ని నిలిపారని ఆయన అన్నారు. ఇప్పటికి అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ కండువా వేసుకుని వెళ్లే ప్రజలు ఆశీర్వదించి ఆహ్వానిస్తున్నారనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు బీఆర్ఎస్ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలని కాంగ్రెస్ పన్నిన పన్నాగంలో మనమంతా బలైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు వారి దుష్ప్రచాలకు ధీటుగా జవాబు ఇవ్వలేకపోయామన్నారు. మన పార్టీకి, ఉద్యమానికి గొప్ప చరిత్ర ఉందని, ఆ చరిత్రను తెలుసుకుంటనే చరిత్ర సృష్టించగలుగుతామని అన్నారు. ఇప్పటికి కాంగ్రెస్ పాలకులు మనం వింటుండగానే మనం చూస్తుండగానే మోసం చేస్తున్నారని, అబద్దాలు మోసాలను ఇంకా ఆపడం లేదన్నారు. ఇప్పటికి మనకు ఏమీ అర్థం కాదు, మమ్మల్ని ఎవరూ ఎదురించలేరనే అహంకారంతోనే రాష్ట్రాన్ని విచ్చిన్నం చేస్తూ దివాలా దిశగా నడిపిస్తున్నారని అన్నారు. దీక్షాదివస్‌కు ఎంత చరిత్ర, ఎన్ని త్యాగాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు రైలు రోకోలు, ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినవాళ్లు అనేక మంది ఉన్నారని, అయినా మనం అమాయకులమని మళ్లీ మళ్లీ మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రెండు రోజుల క్రితం మహాముత్తారం మండలంలో ఓ సర్పంచ్ అభ్యర్థిని ఖారారు చేసుకుని తనవద్దకు వచ్చారని, అయితే చిన్న కాళేశ్వరం మీ నాయకుడు ఎందుకు పూర్తి చేయలేదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నట్లు తనను అడిగారన్నారు. ఇంత అమాయకంగా ఉన్నాం కనుకనే మనల్నీ ఇంకా మోసం చేస్తున్నారని, 2008లో చిన్న కాళేశ్వరంకు శంఖుస్థాపన చేసిన సమయంలో మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నారని, 2014వరకు మంత్రిగా ఉండి కూడా ఆ పనుల్లో ఇంచు చేయలేదన్నారు. అటుతర్వాత 2014లో తాను ఎమ్మెల్యేను అయ్యానని, ఒక ఎమ్మెల్యేగా ఆనాడు మంత్రి చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుపై చిక్కుల్లో పెట్టిన సమస్యలను పరిష్కరించలేకపోయానన్నారు. కానీ రెండేళ్ల క్రితం మంత్రి అయిన తర్వాత జరిగిన ర్యాలీలో ఏడాదిలోపు చిన్న కాళేశ్వరం



పూర్తి చేస్తానని ప్రకటించారని కానీ ఇప్పటి వరకు ఏ పని చేయలేదన్నారు. అంటే ఆనాడు మంత్రిగా ఆరేండ్లు, ఇప్పుడు రెండేళ్లు వృథా చేసినా కాంగ్రెస్సోళ్లకు కన్పించదు కానీ మనం అమాయకులం కాబట్టే ఏదో చిక్కు ప్రశ్న వేసి భయపెడుతే భయపడుతున్నారని ఆయన వాపోయారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ కాంగ్రెస్సోళ్లు తట్టుకోలేరనే విషయాన్ని ప్రతి కార్యకర్త గమనించాలన్నారు. ప్రతి కార్యకర్త దీక్షాదివస్ చరిత్రను తెలుకోవాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

## ఆంగ్ల విభాగంలో దైద విజయప్రకాష్ కు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: "వాయిసెస్ ఆఫ్ ది అన్ హెర్డ్: ఏ కల్చరల్ అప్రోచ్ టు రూడి వీబ్ సెలెక్ట్ నావెల్స్"అనే పరిశోదక అంశంపై ఆంగ్ల విభాగాధిపతి, సహాయఆచార్యులు డా.ఆర్. మేఘనారావ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్లా రాజేందర్ తెలిపారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలోని స్కూల్ హెడ్ మాస్టర్ దైద అబ్రహం కుమారుడైన ప్రకాష్, ప్రభుత్వ హైస్కూల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివి సూర్యాపేటలో త్రివేణి కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ శ్రీ వెంకటేశ్వర కళాశాలలో ఆంగ్ల సాహిత్యంలో చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని నిజాం కళాశాలలో ఆంగ్ల సాహిత్యం పై పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ చేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో కెనడా నవలా సాహిత్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనాపత్రాలు ప్రచురించారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగ ఇంచార్జ్ శాఖాధిపతిగా, ప్రజా సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయప్రకాష్ తనకు పరిశోధనలో సహకరించిన విభాగాధిపతి మేఘన రావుకి,కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డికి, రిజిస్ట్రార్ రామచంద్రం కు శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ కి, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ కి పరిశోదనకు సహకరించిన అందరు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### గూడూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల దయానంద్ గుప్తా

### సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఉప్పల దయానంద గుప్తా



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల దయానంద్ గుప్తా ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఉప్పల దయానంద గుప్తా అన్నారు.కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల దయానంద్ గుప్తా,గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే ముఖ్యగా నా ఉద్దేశంగా భావించి నామినేషన్ వేస్తున్నట్టు ఆయన తెలిపారు.వారి వెంట మాజీ సర్పంచులు బ్యాగరి సత్యయ్య,,రాందాస్ నాయక్ గూడూరు గ్రామ, కాంగ్రెస్ కమిటీ కల్వకోల్ సిద్దు గౌడ్,మండల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ వాజిత్ అలీ మైలారం నర్సింగరావు గ్రామ పెద్దలు మరియు మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు



# అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు



చింతకాని, నేటి శుభోదయ ::: గ్రామపంచాయతీలకు పాలకవర్గాలకు నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ముగియనుండడంతో మండల పరిధిలోని అన్ని గ్రామాల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు సంబంధిత కార్యాలయాలకు బారులు తీరారు.మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో బి ఆర్ యస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొమ్ము ప్రభ స్థానిక నేతలతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మదార్,నాదెండ్ల జయరాజు, సత్యనారాయణ,నాదెండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా భానోత్ జ్యోతి నామినేషన్ దాఖలు

### బలపరిచిన సిపిఎం, తెలుగుదేశం, బిజెపి నేతలు

### భారీ ర్యాలీతో గ్రామపంచాయతీ కార్యాలయం వరకు...



బోనకల్, నవంబర్ 29 :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామ పంచాయతీ సిపిఎం, తెలుగుదేశం, బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ జ్యోతి శనివారం నామినేషన్ దాఖలు చేశారు.



స్థానిక నేతలు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బానోత్ జ్యోతి



మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి, పునాది సేవల బలోపేతం కోసం కృషి చేస్తానని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ నామినేషన్తో బోనకల్ గ్రామ ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఈ నామినేషన్ కార్యక్రమానికి మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతిని ఆశీర్వదించారు. ముందుగా భారీ ర్యాలీతో గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వెళ్లారు.

# జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి

## యాడ్ ఎన్జీవో వ్యవస్థాపకులు కొంకటి రవి




కరీంనగర్, నేటి శుభోదయ ::: రెటైల్ స్పార్క్, యూత్ యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంలో డిసెంబర్ ఒకటో తేదీన కరీంనగర్ పట్టణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యాడ్ ఎన్జీవో వ్యవస్థాపకుడు కొంకటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ముకరంపురలో ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న తమ కార్యాలయంలో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమ్యూనిటీ స్పోక్స్ పర్సన్స్, ప్యాకింగ్, సార్టింగ్, డెలివరీ విభాగాలలో తొలి దశలో 50 మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ. 15000 నుండి వేతనం ఉంటుందన్నారు. రైతులను నేరుగా వినియోగదారులతో కలపడం, నాణ్యమైన ఆహార ఉత్పత్తులు మార్కెట్ ధరల కన్న తక్కువతో నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చడం, చిన్న దుకాణదారులను డిజిటల్ విధానంలో అనుసంధానం చేయడం లక్ష్యంతో రెటైల్ స్పార్క్ సంస్థ పనిచేస్తున్నదని వివరించారు. రైతుల అభివృద్ధి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, చిన్న దుకాణదారుల ఆర్థిక ప్రగతికి రెటైల్ స్పార్క్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా మహిళ స్వయం సహకార సంఘాల ఉత్పత్తులను కూడా ఈ సంస్థ మార్కెటింగ్ చేస్తుందన్నారు. మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్న కుటుంబాలకు చెందిన యువతకు ఉద్యోగ అవకాశాలలో తొలి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ ప్రగతి యజ్ఞంలో భాగస్వాములు కాదలచిన నిరుద్యోగ యువతీ,యువకులు ఉపాధి అవకాశాల కోసం కింది ఫోన్ నెంబర్ లో (94418 00040) సంప్రదించాలని సూచించారు.

# మేజర్ పంచాయతీ అభ్యర్థి గా పసుపులేటి శ్రీలత



నేలకొండపల్లి, నేటి శుభోదయ :స్థానిక మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి గా పసుపులేటి శ్రీలత ను నియమించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సమక్షంలో జరిగిన మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా దయాకర్రెడ్డి మాట్లాడారు....మేజర్ పంచాయతీ లో విద్యావంతురాలు, శ్రీలత ను భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. మేజర్ పంచాయతీ అభివృద్ధి పై మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడాలి' గోవిందరావు. మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, వెంకన్న, నాయకులు మైశా శంకర్. బొందయ్య, శ్రీనాథ్. సుభాన్, వెంకటేశ్వర్లు, కడియాల నరేష్. కె. రమేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలి

## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





మంథని / రామగుండం, నవంబర్-29, నేటిశుభోదయ: డిసెంబర్ 31 లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ కూరపాటి వైద్య, సామాజిక సేవలు విశ్వవ్యాప్తం కావాలి

### హ్యాపీ బర్త్ డే టు వైద్యరత్న అవార్డీ డాక్టర్ కూరపాటి జీ

### నవజాత శిశువు, చిన్నారులు, తలసీమియ బాధితుల ప్రాణదాత ఐకాన్ డాక్టర్ కూరపాటి

### డాక్టర్ కూరపాటి ప్రదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు

### విషెష్ తెలిపిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు జానిపాషా, టి ఎస్. చక్రవర్తిలు

### ఘనంగా వైద్యరత్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు ఎస్.కె జానీ పాషా, టీ.ఎస్. చక్రవర్తి





ఖమ్మం, నేటి శుభోదయ ::: నవజాత శిశువులు, అనారోగ్య చిన్నారులు, రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలకు నిజమైన జీవనదాతగా నిలుస్తున్న వైద్య రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ ఎగిసిపడింది. ఆయన్ను సన్మానిస్తూ "హ్యాపీ బర్త్ డే టు డాక్టర్ కూరపాటి" అంటూ సోషల్ మీడియా, వైద్య వర్గాలు, ప్రజా వర్గాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు, అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి కూడాను అభిమానులు, వైద్యం పొందిన చిన్నారుల కుటుంబ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు పెడియాట్రిక్ నిపుణులు జన్మదిన శుభాకాంక్షలను పంపిస్తూ డాక్టర్ సేవలను కొనియాడారు. శ్రద్ధతో, సహానుభూతితో, సమయానికి వైద్య చికిత్స అందిస్తూ మేల్కొన్న ప్రతిసారి చిన్నారుల జీవాలలో కొత్త వెలుగు నింపుతున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టులు జానీ పాషా, టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, తలసీమియా బాధితుల కోసం బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ప్రాణాలను కాపాడుతూ, మరోవైపు చిన్నారి ఆరోగ్యానికి జీవన శక్తిగా నిలుస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ నిజమైన హెల్త్ హీరో. వైద్య రత్న అవార్డు ఆయనకు లభించడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం. సెలవు రోజులలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా పెడియాట్రిక్ వైద్యులకు ప్రేరణగా నిలవాలనే మా ఆకాంక్ష అని అన్నారు. 29 రాష్ట్రాల అభిమానులు, "మీ సామాజిక సేవలలో మేమంతా మీతోనే!" అంటూ డాక్టర్ కూరపాటి సేవలకు మద్దతు తెలుపుతున్నారు. ఈరోజు డాక్టర్ కూరపాటి వైద్యశాలలో ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది చిన్నారులకు జీవదాతగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.



# పాదయాత్రగా శ్రీశైలానికి తరలిన శివ స్వాములు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో కార్తీక మాసంలో మాలలు ధరించి శివ స్వాములు శివ దీక్ష ప్రారంభించారు. శనివారం శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి,జ్యోతిర్ముడులతో శ్రీశైల యాత్రకు బయలుదేరి వెళ్లారు.ఈసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గంద్ర లక్ష్మమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు కుంభం పాండు రంగారెడ్డి,టేకుల ఆంజనేయులు,మంగలి కృష్ణ,స్వాములు కరికె పర్వతాలు,టేకులమల్లేష్,కరికె సురేష్,తైద విజయ్ కుమార్, కొంగండ్ల నరేష్,కోరె శ్రీకాంత్, కరికె రాములు,పూజారి రుమాండ్ల శివశంకర్,బోధ రంగయ్య పంతులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయిణి, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



పులిచెర్ల, నవంబర్ 29,(నేటి శుభోదయ) : మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం మండలంలోని ఉపాధ్యాయిణి, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. ఉపాధ్యాయుల బృందాన్ని క్రికెట్ టీం కు ఎంపిక చేసినట్లు, ఉపాధ్యాయిణి బృందానికి త్రో బాల్ ఎంపిక చేశారు. ముఖ్య అతిథులు మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య, పోకల తాతయ్యులు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుణి, ఉపాధ్యాయ బృందానికి క్రీడా రంగాన్ని మెరుగుపరచడానికి కిరాణా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలతో మానసికల్లాసం సాధ్యమవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బృందం క్రీడా విభాగం లో 4 జట్లు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మందిని తుది జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన జట్టు డివిజన్ స్థాయిలో పులిచెర్ల మండల జట్టుగా పాల్గొంటుందని అన్నారు. అలాగే మహిళా విభాగంలో త్రోబాల్ జట్టుకు పాల్గొన్న ఉపాధ్యాయులు ప్రతిభజన 12 మంది క్రీడా కారులను తుది జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని వ్యాయామ దార్శికులు క్రీడాకారుల ఎంపికను విజయవంతంగా నిర్వహించారు.



# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత



పులిచెర్ల, నవంబర్ 29,(నేటి శుభోదయ) :గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై వెలుగు మహిళ సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో హరి మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత పాటించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మహిళా సంఘాల సభ్యులు గ్రామాలలో పరిశుభ్రతపై సంఘ సభ్యులకు అవగాహన కల్పించి శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ లోకేష్, రమేష్ బాబు గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ పై సమగ్రంగా వివరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, సంఘమిత్రలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం దీక్షా దివస్: డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 29,(నవంబర్): ఈరోజు వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బి ఆర్ ఎస్ భవన్ (జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం) లో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ... తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో. కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో అని ప్రకటించిన కే సి ఆర్ గారు తరాల తెలంగాణ గోస తీర్చేందుకు గాను ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుని తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టమే లిదీక్షా దివస్ అని తెలిపారు. స్వరాష్ట్ర పోరాటాన్ని మలుపు తిప్పి, తెలంగాణ నుదుటిరాతను మార్చిన దీక్షా దివస్ రాష్ట్ర ప్రజలకు ఎప్పటికి గుర్తుండిపోయే పండుగ రోజన్నారు. ఆరోజు కేసీఆర్ గారు చేసిన దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, ఆయన పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. దీక్షా దివస్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కే సి ఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. లితెలంగాణ తల్లి చిత్రపటానికి పూలతో వందనం చేసి, తెలంగాణ అమర వీరుల స్థూపం (చిత్రపటానికి) పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను 'దీక్షా దివస్' వేదికగా మరోసారి నెమరేసుకుని తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు. ఈ సమావేశంలో బీ సీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి గారు, జెడ్ పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ గారు మరియు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





# బండోని గూడ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

## సర్పంచ్ అభ్యర్థిగా జట్ట కుమార్ నామినేషన్ దాఖలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలములోని బండోని కూడా గ్రామ అభివృద్ధి నా ధ్యాయముగా పనిచేస్తానని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బండోని గూడ గ్రామ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నందిగామ మండలంలోని చేగూర్ బూత్ లో బండోని గూడ సర్పంచ్ అభ్యర్థి జట్ట కుమార్ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో సర్పంచ్‌గా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని,గ్రామాభివృద్ధికి ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని,గ్రామ ప్రజల సంపూర్ణ సహకారం,ఆశీస్సులతో మళ్లీ విజయం సాధించి,గ్రామ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేసి, బండోని గూడని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేషన్ ప్రక్రియ సందర్భంగా జట్ట కుమార్ వెంట కుటుంబ సభ్యులు,ముఖ్య అనుచరులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆయన నామినేషన్ దాఖలుకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఎన్నికల కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వారి వెంట మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు దాత కోచగంటి స్రవంతి భానుశర్మ దంపతులు అన్నప్రసాద వితరణ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29 : షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నేటికీ 12వ రోజు నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత కోచగంటి స్రవంతి భానుశర్మ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులతో పాటు పినపాక ప్రభాకర్,నక్కల వెంకటేష్,మలినేని సాంబశివ రావ,వెంకట క్రిష్ణ రెడ్డి,కట్ట వెంకటేష్,మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, అయ్యప్ప స్వామి సేవలో కాసోజు శివ స్వామి, ఆర్ ఎన్ రాజు స్వామి,పవన్ స్వామి,శివ స్వామి,రాఘవేందర్ స్వామి,రాజేష్ స్వామి,క్రిష్ణ స్వామి,వినయ్ స్వామి తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు

# చేగూర్ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన బంటారం మల్లేష్ గౌడ్





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ సర్పంచ్ పదవి కోసం గులాబీ పార్టీ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ సాదాసీదాగా నామినేషన్ వేశారు. సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ 10 మంది వార్డు సభ్యులతోపాటు గులాబీ నేతలతో పాటు ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, చేగూర్ గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ సహకారంతో చేగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు.మల్లేష్ గౌడ్ వెంబడి మాజీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా బండోని గూడ

## గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పసుల బుచ్చయ్య





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం బండోని గూడా గ్రామ సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని పసుల బుచ్చయ్య అన్నారు. నందిగామ మండలంలోని బండోని గూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పసుల బుచ్చయ్య ,గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల బుచ్చయ్య మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే నాముఖ్య ఉద్దేశంగా భావించి నామినేషన్ వేస్తున్నట్టు ఆయన తెలిపారు.వారి వెంట మాజీ ఎంపిటిసి జెట్ట శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు పసుల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదయ్య, జాలగూడం ఆంజనేయులు, పర్వతయ్య, టీచర్ పాండు, జే రాజు, పాండు, మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి

## త్వరలో సంఘాలతో భేటి

## సమస్యలన్నీ పరిష్కరిస్తాం : మంత్రి పొంగులేటి హామీ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, పి రాధిక, గుడిగ రఘు, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ స్కీం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు



నేపథ్యంలో.. ఇండ్లస్థలాల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని కోరారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా... రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి పొంగులేటి...త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ లను కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.

# అంగరంగ వైభవంగా బాపట్ల పాత బస్టాండ్ నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు మార్గశిర మాసము రెండవ శనివారం లఘుదీపోత్సవం దీపోత్సవం నిర్వహించారు



**బాపట్ల ప్రతినిధి నవంబర్ 29 (నేటి శుభోదయ): ఈరోజు బాపట్ల ఆర్టీసీ పాత బస్టాండులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు మార్గశిర మాసం రెండవ శనివారం కావున ఈరోజు సాయంత్రం 6:30 కు లఘుదీపోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక మంది భక్తులు వచ్చి స్వామి వారి కృపకి పాత్రులు అయ్యారు .**

# అనంతసాగర్ సర్పంచ్ పోటీలో లక్ష్మీకాంతమ్మ

## నామినేషన్ కు భారీగా తరలివచ్చిన గ్రామస్థులు

## గ్రామంలో అన్ని వర్గాల మద్దతు లక్ష్మీకాంతమ్మకే



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ సామాజిక సేవకురాలు, రాష్ట్రస్థాయి కళాకారిణి, కాంగ్రెస్ సీనియర్ మహిళానేత పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ అనంతసాగర్ గ్రామ సర్పంచ్ పదవికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శనివారం వందలాది మంది గ్రామస్థులు, ముఖ్య కాంగ్రెస్ నేతలు వెంటరాగా గ్రామంలో భారీ స్థాయి ర్యాలీ నిర్వహించి రిటర్నింగ్ ఆఫీసర్ కు తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. గత 30 సంవత్సరాలుగా లక్ష్మీకాంతమ్మ గ్రామంలోనే కాకుండా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో సామాజిక కార్యకర్తగా మహిళా చైతన్యం, బాలకార్మిక సమస్య, మూఢనమ్మకాలు మొదలైన అంశాలపై విశేష కృషి చేసి ఎన్నో జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. వందలాది గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థిక స్వావలంబనకై విశేష కృషి చేసినందుకు గాను సామాజిక సేవ విభాగంలో లక్ష్మీకాంతమ్మ గౌరవ డాక్టరేట్ కూడా అందుకున్నారు. గ్రామంలో అందరికీ తలలో



నాలుకగా ఉంటూ నిత్యం ప్రజాసమస్యల పరిష్కారంలో అందుబాటులో ఉండే లక్ష్మీకాంతమ్మ సర్పంచ్ పదవికి పోటీ చేస్తుండటంతో గ్రామస్థులు కుల మతాలకు అతీతంగా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. జిల్లా మంత్రివర్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులు లక్ష్మీకాంతమ్మకు ఉండటం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మీకాంతమ్మ సర్పంచ్ గా గెలిస్తేనే ప్రభుత్వ పథకాల విషయంలో, గ్రామాభివృద్ధి విషయంలో అనంతసాగర్ పూర్తిగా అభివృద్ధి చెందుతుందని మెజార్టీ గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# కంకిపాడు ,పునాదిపాడు గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతం




కంకిపాడు, నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించడం పట్ల విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులను, విద్యార్థినులను గ్రామస్థులు అభినందించారు. ఎన్. ఎస్. ఎస్. విద్యార్థినులు రెండు యూనిట్లుగా విడిపోయి ఒక యూనిట్ కంకిపాడు, రెండో యూనిట్ పునాదిపాడు గ్రామాలలో ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో చేపట్టడం పై గ్రామస్థులు అభినందించారు. పునాదిపాడు గ్రామంలో విజయవాడ లోని అను మై బేబీ హాస్పిటల్ గైనిక్ వైద్యురాలు ఎన్. మౌనిక, చిన్నపిల్ల ల వైద్యుడు రేవంత్ . స్త్రీలకు సంబంధించిన పాప్స్ మేయర్ టెస్టులు ,గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.విద్యార్థినులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం, క్యాన్సర్ అవేర్నెస్ మీద అవగాహన కల్పించే విధంగా ర్యాలీని,క్లీన్ అండ్ గ్రీన్, సానిటరీ న్స్ అవగాహన







కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.పునాదిపాడు హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల, అవగాహన కల్పించేలా సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .కె.సరళ టి .నాగరాణి పర్యవేక్షించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : కొండాపూర్ 104 డివిజన్ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ లో అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వరంలో ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అనే పేరు చెప్పుకుంటున్నామంటే దానికి బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ వాళ్ళనే సాధ్యమైందని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెలియట్లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. మాజీ మంత్రి కేటీఆర్ కోట్ల రూపాయల నిధులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి



ఇచ్చారని. ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినప్పటి నుండి ఎన్ని కోట్ల నిధులు తెచ్చారు ప్రజల సమక్షంలో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసేవారికి కార్పొరేటర్ ఎన్నికలలో ఎమ్మెల్యే ఎన్నికలలో అవకాశాలు ఇప్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే మాధవరావు కృష్ణ రావు హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే గాంధీ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు తిరిగిరావాలని కృష్ణారావు కోరారు. మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి




చెప్పినట్టు జై తెలంగాణ అనే పదం ఎమ్మెల్యే గాంధీ నోట వెంట రాలేదని. దానికి సాక్ష్యం మాజీ కార్పొరేటర్ సాయిబాబా అని చెప్పడం ఎంత ఆశ్చర్యంగా ఉందని మన తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉండడం ఇంకా మనం ఉండనిస్తున్నామంటే ప్రాంతీయ విభేదాలు లేకుండా. స్నేహభావంతో కలిసి ఉండాలని కెసిఆర్ ఆలోచన అని ఈ సందర్భంగా తెలిపారు . మా కార్యకర్తలను పోలీసు వారు ఇబ్బంది పెడుతు తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని పోలీసు వారికి సూటిగా చెప్పారు . అల్లావుద్దీన్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్లో ఏ సమస్య వచ్చినా ప్రజలతోపాటు ఉంటూ వారి సమస్య పరిష్కరిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి. కంటెస్టెండ్ కార్పొరేటర్ రవి యాదవ్. సీనియర్ నాయకులు రంగారావు, వాల హరీష్ రావు, గంగారం సంగారెడ్డి , బాబు మోహన్ మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, చందానగర్ శ్రీకాంత్ , మహిళ నాయకురాలు రోజా డివిజన్ సీనియర్ నాయకులు సంతోష్, బాలరాజ్, లక్ష్మణ్ , మహేందర్, రాజశేఖర్, యాదగిరి., శ్రీను, నాయుడు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# లోలోపల చిచ్చులు ఎవరి దారి వారిదేనా...



నేటి శుభోదయ వికారాబాద్ 29(నవంబర్): క్రమశిక్షణ లేని వికారాబాద్ కాంగ్రెస్... అభివృద్ధి జరుగుతలేదని కొందరు ఏం పనులు అయితలేదని మరి మరొకరు... కాంగ్రెస్ నాయకుల మధ్యలో నే కాంగ్రెస్ పై విమర్శలు. ఒకరిపై ఒకరు లో లోపల విమర్శలు కొంతమంది నాయకుల వ్యవహార శైలి కొందరికి నచ్చట్లేదు అంట. రాజకీయ పార్టీలలో ఎత్తులు పై ఎత్తులు చిచ్చులు ఒకరిపై ఒకరు ఆరోపణలు వివాదాలు అసంతృప్తి ఇది కామన్ కానీ వికారాబాద్ కాంగ్రెస్ లో డిఫరెంట్ రాజకీయాలు నడుస్తున్నాయి అంట... ఆశించినంత అభివృద్ధి లేదు ఆశించినంత కార్యకర్తలకు ప్రోత్సాహం లేదు అంట... సమన్వయం లేదా... కార్యకర్తలకు ప్రోత్సాహం లేదా... క్రమశిక్షణ దారి తప్పిందా...... లో లోపల వికారాబాద్ కాంగ్రెస్ రగిలిపోతుందా.....

# అయ్యప్ప స్మరణలతో ఉప్పొంగిన ముస్తఫానగర్

## శ్రీదివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాపడి పూజ



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం ముస్తాఫానగర్ ప్రాంతం శనివారం 'స్వామియో శరణం అయ్యప్ప, అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప' నామస్మరణలతో మారుమ్రోగింది. ఖమ్మం ముస్తాఫానగర్ కి చెందిన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపాకతిళ్ల నారాయణ నంబూద్రి చేత మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిగిరీశుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ భాస్కర్ గురుస్వామి భజనా బృంధం పాడిన పాటలు భక్తులను తన్మయత్వంలోకి ముంచెత్తాయి. గుంటూరు కి చెందిన రాము భవాని స్వామి పలు దేవతామూర్తుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు.41రోజులు అన్నదానానికి సహకరించిన అన్నదాతలకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ చిత్రా రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట మల్లికార్జున్,కృష్ణమూర్తి ,నిదిగొండ శేఖర్,కూరపాటి రవితేజ, సామినేని రవి,గురువేందర్, కిషన్,చెరుకూరి ఉపేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.







# పుణ్య పురం గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





వైరా నేటి శుభోదయ : వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన యంగల మరియమ్మ గ్రామ ప్రజలకు శాసనసభ్యులు రాందాస్ నాయక్ అభినందనలు తెలిపారు వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీ ని ఏకగ్రీవం చేసుకొని సర్పంచ్ యంగల మరియమ్మ గ్రామప్రజలు కాంగ్రెస్పార్టీనాయకులువచ్చి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూవైరా మండలం పుణ్యపురం గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను గతంలో మనం పుణ్యపురం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అక్కడ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ప్రభుత్వాన్ని అక్కడి నుంచే ప్రారంభించే ఊరి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనను పుణ్య పురం గ్రామంలో అమలు చేసినందుకు కృతజ్ఞతగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామాన్ని ఏకగ్రీవం చేసి సర్పంచ్ మరియమ్మ రోజుక్యాంపుకార్యాలయానికి తీసుకొచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఈసందర్భంగాతెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగబోయిన కృష్ణ, పుణ్యపురం మాజీ సర్పంచ్ గద్దె మల్లికార్జున్, యంగల కృష్ణ, పుణ్యపురం మాజీ సర్పంచ్ జోనేనోయిన వెంకటేశ్వర్లు, ఆవల నాగబాబు, వాకదాని నాగరాజు, అదేవిధంగా వైరా నియోజకవర్గ నాయకులు మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), పమ్మి అశోక్, కట్ల సంతోష్, పణితి శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మపల్లి కృష్ణారావు, పుల్లం రాజు, కొండల రాజు, సైదులు రాజు, ఊరుకొండ నాగేశ్వరావు, నారపోగు రవి, మెరుగు వెంకటి, గద్దె శ్రీనివాసరావు, కంభంపాటి అప్పారావు, నాగబోయిన నాగేశ్వరరావు, కంభంపాటి కరుణాకర్ రావు, బట్టు యాలాద్రి,మేగనం మహి, తదితర పాల్గొన్నారు.....

# హైకోర్టు న్యాయమూర్తి ని కలిసిన న్యాయవాది పరిషత్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా పర్యటనకై విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి ని జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చులు అందజేసిఅభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కోర్టు న్యాయవాదుల సమస్యలు పరిష్కారం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద ప్రతినిధులు మాణిక్ రాజ్ సుజీత్ రెంజర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం:డిసిసి అధ్యక్షులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 29(నేటి శుభోదయ): త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని నూతన డిసిసి అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డి అన్నారు.శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పెట్టి ప్రజలకు మోయలేని భారాన్ని గత పాలకులు మిగిల్చారని,అయినా అభివృద్ధిలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రజలను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ పార్టీ కార్యకర్తల నుండి జిల్లా పార్టీ కార్యకర్తల వరకు కష్టపడి పనిచేసి జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి అందరు తమ వంతుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.అందరూ కలిసి పనిచేస్తేనే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవటానికి సులభం అవుతుందని అన్నారు.అలాగే డిసెంబర్ ఒకటవ తారీఖు సోమవారం లక్ష్మీ కల్యాణ మండపంలో తన ప్రమాణ స్వీకారం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.సోమవారం ఉదయం మాధవ్ నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత మాధవ్ నగర్ సాయిబాబా మందిరం నుండి లక్ష్మీ కళ్యాణ మండపం వరకు పార్టీ కార్యకర్తలు నాయకులతో ర్యాలీగా వచ్చి అనంతరం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో నూడా చైర్మన్ కేశ వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,నూతన నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,శేఖర్ గౌడ్,విపుల్ గౌడ్,తిరుపతి,సంతోష్,జావిద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ మండల బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం




నేటి శుభోదయ వికారాబాద్ 29(నవంబర్): వికారాబాద్ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ గారి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశం లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి గ్రామం లో అవకాశం ఉన్న చోట సర్పంచ్ గా మరియు వార్డ్ మెంబర్ గా పోటీలో నిలబెట్టాలి అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేకతతో ఉన్నారు 6 గ్యారెంటీలు అని ప్రజలను మోసం చేశారు అని ప్రతి గ్రామం లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల ను గెలిపించాలి అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్ గారు పార్లమెంట్ కో కన్వీనర్ అమరేంద్ రెడ్డి గారు జిల్లా జడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ బస్వలింగం గారు జిల్లా కౌన్సిల్ నంబర్ గోపాల్ రెడ్డి గారు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గూడూర్ గ్రామాభివృద్ధి కోసం అవకాశం ఇయ్యండి

## గూడూరు సర్పంచ్ అభ్యర్థి పెండ్లి మడుగు రాజు గౌడ్

## సర్పంచ్ అభ్యర్థిగా పెండ్లి మడుగు రాజు గౌడ్ నామినేషన్



షాద్నగర్ నియోజకవర్గం మేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గూడూరు గ్రామ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కోత్తురు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పెళ్లిమడుగు రాజు గౌడ్ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూడూరు గ్రామ ప్రజలకు సేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని పెండ్లి మాడుగు రాజుగౌడ్ అన్నారు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి సామాజిక సేవ చేయడానికి సర్పంచ్ పదవి స్వీకరించడానికి ముందుకు వచ్చాని అన్నారు కనుక ప్రజలే నాదేవుళ్ళగా భావించి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని నాపై నమ్మకం ఉండి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నేను ప్రజలను గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నాడు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు మహిళలతో పాటు కుటుంబ సభ్యులు తో నామినేషన్ దాఖలు వేశారు



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
ఆదివారం - 30 - నవంబర్ - 2025

## మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేయండి..

### యం.సి.పి.ఐ. యు మియాపూర్ డివిజన్ కమిటీ

### కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకి 2023 సం"లో నూతనంగా 1 కోటి 51 లక్షల రూపాయలతో శిలాఫలకం వేసి దాదాపు మూడు సంవత్సరాల అవుతున్నఇంకా పాఠశాల భవన నిర్మాణం అసంపూర్ణంగా కట్టి వదిలేయడం వల్ల దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గదులు సరిగ్గా లేకపోవడం వలన ఒక్కొక్క తరగతులలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చదివించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు కావున వెనువెంటనే స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిన్న సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్ కి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చెప్పడం జరిగింది. అందులో కార్పొరేటర్ ప్రియారిటీగా ప్రజా సంక్షేమం అవసరం కొరకు వినియోగించుకోవచ్చు అందులో నుంచి 30 లక్షల రూపాయలు అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న పాఠశాల భవనం పని పూర్తి చేయుటకు కేటాయించాలని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ నాయకత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉన్న మీ సేవ సెంటర్ ని తొలగించాలి. మంజూరైన ఒక కోటి 51 లక్షల రూపాయలు ఎక్కడ వినియోగించారు పాఠశాల భవనానికి వినియోగిస్తే భవనం అసంపూర్ణంగా ఎందుకుంది అనేది ప్రజలకు సమాధానం డిమాండ్ చేశారు. మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి ఎక్కడ చదువుతున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ (యు) మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులుకార్యదర్శి వర్గ సభ్యులు యం డి సుల్తానా బేగం, జి శివాని, ఎండి రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.



# మార్క్సిస్టు మందారం అనారోగ్యంతో నేలకొరిగింది

**యాచారం మండల సిపిఎం కార్యదర్శి**
**ఆలంపల్లి నరసింహ.**
**సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సామెల్ ఘన నివాళి.**
**నేలకొరిగిన మందారం**
**పెండ్యాల బ్రహ్మయ్య.**
**యాచారం మండలం సిపిఐ ఎం పార్టీ మాజీ కార్యదర్శి.**
**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తూ.**
**ప్రస్తుత సిపిఐ ఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు.**
**నవతెలంగాణ దినపత్రిక వ్యాసరచన కవి.**
**సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో నేలకొరిగిన మందారం.**
**బ్రహ్మన్న గారి ఆశయాలను సాధిస్తాం.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి నవంబర్ 29: యాచారం మండల కేంద్రంలోని సిపిఐ ఎం పార్టీ పెండ్యాల బ్రహ్మయ్య మరణం పార్టీకి ఎంతో తీరం లోటు అంటూ మాట్లాడుతూ, పార్టీకి గత 30 ఏళ్లుగా తన సేవలు ఎంతగానో ఉపయోగించారు. తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కామ్రేడ్ బ్రహ్మయ్య పార్టీ కోసం సిఐటియు సంఘం అభివృద్ధి కోసం,ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలను నిర్వహించిన ఘనత ఈ కామ్రేడ్ సొంతం అని వ్యక్తం చేశారు. యాచారం మండల సిపిఐ ఎం పార్టీ ఉద్యమానికి యాచారం మండల కేంద్రంలో ఆయన స్థానాన్ని ఎవరం కూడా పూడ్చలేమని ఆయన బాధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామని తనకి ఇద్దరు కుమారులు తన సహచరికి యాచారం మండల పార్టీ ఎంతగానో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎల్లవేళలా బ్రహ్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఆయన అన్నారు. ముఖ్యంగా సిపిఐ ఎం పార్టీ కోసం చేసిన సేవ పార్టీ ఎప్పుడు మరువదని ఆయన కుటుంబానికి ఏ చిన్న లోటు వచ్చినా సిపిఎం పార్టీ ముందుంటుంది అన్నారు. యాచారం మండల కామ్రేడ్స్ అందరికీ బ్రహ్మన్న గారు అంతక్రియలు రేపు జరగనున్నాయి కనుక పార్టీ శ్రేణులు సానుభూతిపరులు అందరిని కోరుతున్నాం, అందరు కూడా బ్రహ్మన్న గారి చివరి అంతక్రియలో పాల్గొని మార్క్సిస్టు మందారం ఆత్మ శాంతి చేకూరాలని అంతిమయాత్రలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## 'మహాకుంభమేళా తలపించే విధంగా 2027 గోదావరి పుష్కరాలు..'

### రాజానగరం నియోజకవర్గంలో 10 ఘాట్లను అభివృద్ధి చేసేలా చర్యలు..

### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో బొమ్మూరు కలెక్టర్ కార్యాలయం నందు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని పలు సూచనలు , సలహాలు వినిపించారు. వీరితో పాటు అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ 2027లో పుష్కరాలు ఏ విధంగా జరపాలి, ప్రాధమికంగా ఏ ఏ పనులు ప్రారంభించాలి, మొదలుపెట్టవలసిన పనులు ఏంటి, ఎలాంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను డెవలప్ చేయాలి అనే విషయాలపై నేడు సమావేశం ఏర్పాటు చేశారు. రాజానగరం నియోజకవర్గంలో 14 కిలోమీటర్ల గోదావరి పరీవాహక ప్రాంతం ఉంది. గతంలో పుష్కరాలకు 8 ఘాట్లను అందుబాటులో ఉంచారని గుర్తు చేశారు. రాబోయే పుష్కరాలకు 10 ఘాట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ప్రయాణాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, ఎలక్ట్రిసిటీ కూడా డెవలప్ చేయాలన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు వద్ద యాత్రికులకు బస ఏర్పాటు చేయాలి, పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసేలా చర్యలు చేపట్టాలన్నారు. మహా కుంభ మేళాను తలపించే విధంగా గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం జరపబోతుంది. రోడ్లను 100 అడుగుల రోడ్డుగా వెడల్పు చేయాలి, మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో 'బత్తుల' సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.





## ఈవీఎంల గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి..!

### నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూములు



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు శనివారం ఈవీఎంల గోడౌన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి పరిశీలించారు.అధికారుల సూచనలను అనుసరించి చేపట్టే సాధారణ తనిఖీల్లో భాగంగా ఉదయం స్ట్రాంగ్ రూమ్ గోడౌన్‌ను సందర్శించినట్లు తెలిపారు. స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్‌లో ఉన్న ఈవీఎంల నిల్వ గదిని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, నియోజకవర్గాల వారీగా భద్రపరిచిన ఈవీఎంలను పార్టీ ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసి, సంబంధిత రిజిస్టర్‌లలో సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచబడి ఉన్నాయని తెలిపారు. ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లను పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం కేంద్ర గిడ్డంగుల సంస్థలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోడౌన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి మాసవారీ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అర్బన్ తహసిల్దారు పాపారావు, టీడీపీ ప్రతినిధి ఆనంద్, తదితర ప్రతినిధులు హాజరయ్యారు.

## గూడూరు మక్త గూడ గ్రామాల్లో నామినేషన్ల

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29:: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గూడూరు మక్తగూడ గ్రామాల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారం చివరి రోజు ఉత్సాహంగా కొనసాగింది సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తుగా భారీగా నామినేషన్ల సంఖ్య గణనీయంగా నమోదైంది గ్రామపంచాయతీ కార్యాలయాలు ఉదయం నుంచే జనసంచారంతో కిక్కిరిసిపోయాయి అభ్యర్థులు తమ అనుచరులతో ర్యాలీలుగా వచ్చి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఒక్కొక్క అభ్యర్థి పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి స్వీకరించారు. అధికారుల సమాచారం ప్రకారం నామినేషన్ల వివరాలు గూడూర్ సర్పంచ్ 5,మక్తగూడ సర్పంచ్ 4,గూడూర్ వార్డ్ మెంబర్స్ 29,మక్తగూడ వార్డ్ 11

## తెలంగాణ అఖిలపక్ష మరియు కుల సంఘాల రాష్ట్ర సదస్సు సెంట్రల్ కోర్ట్ లకిడికపూల్ లో సమావేశం




నేటి శుభోదయ ప్రతినిధి 29(నవంబర్): తెలంగాణ అఖిలపక్ష మరియు కుల సంఘాల రాష్ట్ర సదస్సు సెంట్రల్ కోర్ట్ లకిడికపూల్ లో సమావేశం జరిగి నాది. ఈ సమావేశంలో ముఖ్య అతిథి, ఆర్ కృష్ణయ్య ఎంపి మరియు జేఏసీ చైర్మన్, గుజ్జ సత్యం నేషనల్ ఫ్రంట్,తెలంగాణ అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ యాదవ్, బిఆర్ కృష్ణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గెరికే మల్లేష్ యాదవ్ బీసీ ఫ్రంట్ ప్రెసిడెంట్, ఎం రమేష్ గౌడ్ బీసీ సెక్రెటరీ. రాజేందర్ బీసీ హక్కుల సాధన సమితి ప్రెసిడెంట్, రాష్ట్ర నాయకులు అన్ని కుల సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జీవిత ఖైదు



నేటి శుభోదయ వికారాబాద్ 29(నవంబర్): 8 నెలల నిండు గర్భిణీని హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు విధించిన వికారాబాద్ జిల్లా కోర్టు 2016 లో పెద్దేముల్ (మం) బండపల్లి గ్రామానికి చెందిన రవి భార్య సుజాతను గొడ్డలితో మెడపై నరికి హత్య రవి సుజాత దంపతులకు కు ఇద్దరు ఆడపిల్లలు మూడోసారి గర్భం దాల్చిన సుజాతకు మళ్ళీ ఆడపిల్ల పుడుతుందేమోనని అనుమానంతో తరచూ భార్యతో గొడవ గొడవ పెద్దది కావడంతో భార్యపై గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన రవి భార్యను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదీలతో పాటు.. 5000 రూపాయలు జరిమానా విధించిన వికారాబాద్ జిల్లా కోర్టు.



## 'రానున్న పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి'

### శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం ముఖ్యం..

### మంత్రి కందుల దుర్గేష్ -ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): రానున్న పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు %-% 2027 ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్న విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని శాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఈ సందర్భంగా వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు - 2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు. ఈ సమావేశం రాబోయే పుష్కరాలకు ఒక శుభారంభం అని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈసారి పుష్కరాలు గతం కన్నా మరింత ప్రత్యేకంగా ఉండబోతున్నందున ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. 2015 పుష్కరాలకు దాదాపు 5 కోట్ల మంది భక్తులు హాజరుకాగా, ఈసారి 7-8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా రవాణా సదుపాయాలు, భోజనం, త్రాగునీరు, శానిటేషన్, భద్రత వంటి అంశాలలో ముందుగానే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 2015 పుష్కరాల నివేదికలను సమీక్షించి వాటి ఆధారంగా 2027 పుష్కరాలకు అవసరమైన ప్రతిపాదనలను హేతుబద్ధంగా సిద్ధం చేయాలని అన్ని శాఖలను ఆదేశించమని, అందుకు అనుసరించి ఆయా శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విభాగాల వారీగా ప్రతిపాదనలు, అంచనా ఖర్చులు, ఫేజ్-1 / ఫేజ్-2 అమలు ప్రణాళికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాఫిక్ మేనేజ్మెంట్ పార్కింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు అనుసరించి ఘాట్‌ల అభివృద్ధి, మురుగునీటి పారుదల, శానిటేషన్ సిబ్బంది బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపినాథ్, ఎస్బివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## ఆర్. ఎం. వో. డాక్టర్ కళావతి బాయి సేవలు ప్రశంసనీయం

### జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆర్ ఎం వో డాక్టర్ కళావతి బాయి కు ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఇన్చార్జి డీఎం హెచ్ వో గా విశేష సేవలందించి, గత నెలలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో సివిల్ సర్జన్ ఆర్ఎంవో గా విధులు నిర్వహిస్తూ ఈనెల 29 వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ కళావతి భాయి సేవలు ప్రశంసనీయమని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు లు అన్నారు. శనివారం ఆర్ ఎం వో డాక్టర్ కళావతి బాయి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమె ఖమ్మం జిల్లాకు అందించిన సేవలను వారు కొనియాడారు. పలు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఆమె సేవలను ఆదర్శంగా తీసుకునేవిధంగా కృషి చేయాలన్నారు.ఈ మేరకు ఈ మేరకు డాక్టర్ కళావతి బాయ్ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. సతరించిన వారిలో డాక్టర్ కొండలరావు, డాక్టర్ పాపాలాల్, డాక్టర్ జయకుమార్, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్, డాక్టర్ బి కిరణ్ కుమార్, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ మురళీధర్, డాక్టర్ బింధు శ్రీ, డాక్టర్ రవితేజ, డాక్టర్ రమేష్, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ లక్ష్మణ్ రావు, నర్సింగ్ సూపర్డెంట్ శాంతా కుమారి, ఏడి సంతోష్, నందగిరి శ్రీను, రవికిషోర్, కళావతి బాయి ఫ్యామిలీ సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, డాక్టర్ బి చందునాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్, జె. నవీన్ కుమార్, గణాంక అధికారి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం ఐడిఓసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా పిహెచ్ సి, సిబ్బంది, ఖమ్మం జిల్లాలోని వివిధ పిహెచ్ సి ల సిబ్బంది తదితరులున్నారు.







## బెల్టు షాపులపై కొత్తూరు పోలీసులు కొరడా

### 9.69 మద్యం బాటిల్ సీజ్

### అక్రమంగా మద్యం అమ్మితే ఊరుకునేది లేదు కొత్తూరు సిఐ నరసయ్య

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 29: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో చాపల శ్రీరాములు అనే కిరాణా షాపులో అక్రమంగా నిల్వ చేసి ఉన్న మద్యం బాటిలను పోలీసులు సీజ్ చేశారు సుమారు 9 లీటర్ల పైగా మద్యం స్వాధీనం చేసుకున్నారు మద్యం అమ్ముతున్న శ్రీరాములపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామంలోని రవి సింగ్ యొక్క కిరణా షాపులో అక్రమంగా మద్యం నిల్వ ఉన్నదని తెలిసి వెళ్లి చూడగా అక్కడ షాపు తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిల్ ని మొత్తం లెక్కించగా 7, 720 లీటర్లు లభించింది ఇట్టి మద్యను అమ్ముతున్న వ్యక్తి పేరు తెలుసుకున్న రవి సింగ్ తండ్రి అమర్ సింగ్ 42 సంవత్సరాలు నివాసం తిమ్మాపూరు కావు అట్టి మద్యమును అమ్ముతున్న రవి సింగ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని కొత్తూరు సీఐ నరసయ్య మాట్లాడుతూ ఎవరైతే కిరాణా షాపులలో అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. స్థానికులు ఎవరైనా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై సమాచారం ఇవ్వాలని అన్నారు మద్యం అమ్ముతున్న వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని కొత్తూరు సీఐ నరసయ్య తెలిపారు

## పేకాట శిబిరం పై దాడి 17గురు అరెస్ట్, మూడు లక్షల 57వేలు స్వాదీనం



నందివాడ, నవంబర్ 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పేకాట శిబిరం పై నందివాడ పోలీసులు దాడి చేసి 17మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు లక్షల 57వేల 380లు స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ సి. ఐ. ఎస్. ఎల్. ఆర్. సోమేశ్వరరావు తెలిపారు. శనివారం సి. ఐ. సోమేశ్వరరావు కి అందిన సమాచారం మేరకు నందివాడ ఎస్.ఐ. కుడిపూడి శ్రీనివాసుతన సిబ్బంది తో కలిసి రుద్రపాక గ్రామ శివారు గాజులపాడు గ్రామంలో పేకాట నిర్వాహకుడు చలసాని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చెరువు గట్టుపై పేకాట ఆడుతుండగా సి. ఐ. సోమేశ్వరరావు సమక్షంలో పేకాట శిబిరం పై దాడి చేసి 17 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, రు. 3,57,380, 20 సెల్ ఫోన్ లు, ఒక కారు, మూడు మోటార్ సైకిల్ స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం






నేటి శుభోదయ వికారాబాద్ 29(నవంబర్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం సర్పంచ్ పదవి కోసం మొత్తం 15 మంది పోటీ ఎన్నికను ఏకగ్రీవం చేసిన గ్రామ పెద్దలు 15 మందిలో ఒకరి పేరుని సీల్డ్ కవర్ లో పెట్టిన పెద్దలు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620